


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 161 | గురువారం 19 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 161 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 19 THURSNDAY february 2026 | PAGES : 8 | Rs :2-00

## అంబటి రాంబాబుకు బెయిల్.. కస్టడీ పిటిషన్ కొట్టివేత



అమరావతి: 2023 సంక్రాంతి లక్కీ డ్రా కేసులో మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబుకు గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అంబటిని కస్టడీకి కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు డిస్మిస్ చేసింది. ఈ క్రమంలో, జనవరి 31 నుంచి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న అంబటి ఇప్పుడు బయటకు రావడం ఖాయమైంది.ఇటీవల మరో రెండు కేసుల్లో అంబటికి బెయిల్ మంజూరు అయిన తర్వాత... ఆయనపై సంక్రాంతి లక్కీ డ్రా కేసులో పీటీ వారెంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ కేసులో కూడా గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాంతో అంబటి జైలు నుంచి విడుదల కానున్నారు. ఈ నేపథ్యంలో, వైసీపీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. అంబటిపై సంక్రాంతి లక్కీ డ్రా కేసును ఒక జనసేన నాయకుడు పెట్టిన సంగతి తెలిసిందే.

## రాష్ట్రంలోని రైతు సోదరులకు శుభవార్త!: మంత్రి అచ్చెన్నాయుడు

**రాష్ట్రవ్యాప్తంగా శనగల కొనుగోళ్ల ప్రారంభం: 94,500 మెట్రిక్ టన్నుల శనగల సేకరణకు నిర్ణయం**

**రైతు సేవా కేంద్రాల ద్వారా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ: కొనుగోలు చేసిన 15 రోజుల్లోనే రైతు ఖాతాల్లోకి నగదు జమ**

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని శనగ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి శనగల కొనుగోలు ప్రక్రియను నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ ధరల మద్దతు పథకం కింద మొత్తం 94,500 మెట్రిక్ టన్నుల శనగలను సేకరించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ నుంచి ఆదేశాలు అందాయని, నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ సంస్థల ద్వారా ఈ కొనుగోళ్లు జరుగుతాయని వివరించారు.కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసేందుకు అన్ని జిల్లాల్లో సీఎం యాప్ ద్వారా పర్యవేక్షణ ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీలు ఈ సేకరణను పర్యవేక్షిస్తాయని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్, ఏపీ మార్క్‌ఫెడ్ వంటి అన్ని శాఖల సమన్వయంతో నేరుగా రైతు సేవా కేంద్రాల్లోనే కొనుగోళ్లను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రక్రియలో పూర్తి పారదర్శకత కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, స్వయం సహాయక సంఘాలను కూడా భాగస్వామ్యం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.25 లక్షల హెక్టార్లలో శనగ పంట సాగు చేయగా, దాదాపు 3.77 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైతులు తమ పంటను విక్రయించేందుకు సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. పంట కొనుగోలు చేసిన 15 రోజుల లోపే డబ్బులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా పటిష్ట



చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమానికి తమ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు.

## నారా లోకేశ్ ను ప్రశంసించిన ఉండవల్లి అరుణ్ కుమార్

అమరావతి: కోవా బన్ వ్యాపారి వలీకి మంత్రి నారా లోకేశ్ అండగా నిలవడం అభినందనీయమని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ప్రశంసించారు. బీజేపీతో పొత్తులో ఉండి కూడా ముస్లింలకు అండగా ఉండటం మంచి విషయమని ప్రశంసించారు. రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర విభజన హామీలు ఇంకా అమలు కాలేదని ఉండవల్లి విమర్శించారు. ఏపీకి రావాల్సిన రూ. 80 వేల కోట్ల కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని అన్నారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడుస్తున్నా ఏపీకి న్యాయం జరగలేదని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై పోరాడటానికి సుప్రీంకోర్టులో ఒక న్యాయవాదిని ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్ లో ఉన్న హెరిటేజ్, భారతి సిమెంట్స్ ప్రధాన కార్యాలయాలను అమరావతికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో



సిట్ నివేదిక ప్రకారం చర్యలు తీసుకోవాలని చెప్పారు. లడ్డూ అంశాన్ని రాజకీయం చేయడం తగదని అన్నారు.వైసీపీ నేతలను జైళ్లలో పెట్టడం వల్ల కూటమికే నష్టం జరుగుతుందని ఉండవల్లి అన్నారు. చంద్రబాబును జైల్లో పెట్టడం వల్ల జగన్ నష్టపోయారని... వైసీపీ నేతలను జైల్లో పెడితే చంద్రబాబుకే నష్టం జరుగుతుందని చెప్పారు. వైసీపీ తరహాలో కక్ష సాధింపు చర్యలకు కూటమి ప్రభుత్వం వెళ్లకూడదని సూచించారు.

## ముక్కుపచ్చలారని పసిబిడ్డపై గంజాయి మత్తులో జరిగిన పైశాచికం ఇది: షర్మిల

**బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి**

అమరావతి: మదనపల్లెలో ఏడేళ్ల బాలికపై జరిగిన హత్యాచారం అత్యంత దారుణమని, గంజాయి మత్తులో ముక్కుపచ్చలారని పసిబిడ్డపై జరిగిన ఈ పైశాచిక ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ దారుణ ఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నామని, బాలిక కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలో మాదకద్రవ్యాలు ఏరులై పారుతున్నాయనడానికి మదనపల్లె ఘటనే నిదర్శనమని షర్మిల ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై డేగ కన్ను పెట్టామని, ఉక్కుపాదం మోపుతామని కూటమి ప్రభుత్వం చెప్పుకోవడమంతా ఆర్భాటమేనని విమర్శించారు.



మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారమంతా తూతూ మంత్రంగానే మిగిలిపోయిందని ఆమె దుయ్యబట్టారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని విమర్శించారు.బాధిత బాలిక కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో వ్యక్తిగతంగా దృష్టి సారించాలని, గంజాయి, డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం మోపడంతో పాటు నిరంతరం నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి రాష్ట్రాన్ని కాపాడటంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని షర్మిల స్పష్టం చేశారు.

## బొత్స సత్యనారాయణ పట్టు కోల్పోయారు: నారా లోకేశ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో తిరుమల నెయ్యి కల్తీ వ్యవహారంపై చర్చకు వైసీపీ మళ్లీ పట్టుబడుతోంది. నిన్న ఈ విషయమై వైసీపీ తీర్మానం ఇవ్వగా మండలి ఛైర్మన్ మోషేన్ రాజు తిరస్కరించారు. నేడు కూడా అదే సీన్ రిపీట్ అయింది. ఇందాపూర్, హెరిటేజ్ నెయ్యి సరఫరాపై చర్చకు తీర్మానాన్ని ఇవ్వగా మోషేన్ రాజు డిస్మిస్ చేశారు.దీంతో మండలి విపక్ష నేత, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "టీటీడీలో ఇందాపూర్, హెరిటేజ్ నెయ్యి సరఫరాపై చర్చించాల్సిన అవసరం ఉంది. అసెంబ్లీలో ఈ వ్యవహారంపై చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారు. అందుకే మండలిలో చర్చకు మేము డిమాండ్ చేస్తున్నాం" అన్నారు.బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీ లాబీలో నిర్వహించిన చిట్ చాట్‌లో స్పందించారు. "శాసనమండలిలో ఉన్న వైసీపీ సభ్యులపై బొత్స సత్యనారాయణ పట్టు కోల్పోయారు. వైసీపీ నుంచి ఇద్దరు ఎమ్మెల్సీలు వేర్వేరుగా వాయిదా తీర్మానాలు ఇచ్చారు. ఒకరు లడ్డూ కల్తీపై చర్చించాలని, మరొకరు ఇందాపూర్ డెయిరీపై చర్చించాలని అడిగారు. ఈ ఇద్దరు ఎమ్మెల్సీల్లో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి" అని వ్యాఖ్యానించారు.

**క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన నారా లోకేశ్**

ఆంధ్రప్రదేశ్ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ క్రైస్తవ సోదర సోదరీమణులకు లెంట్ సీజన్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవులు అత్యంత పవిత్రంగా భావించే 40 రోజుల ఉపవాస దీక్షల ప్రారంభం సందర్భంగా ఆయన తన సందేశాన్ని విడుదల చేశారు.ఈ మేరకు లోకేశ్ స్పందిస్తూ.. "లెంట్ పవిత్ర కాలాన్ని పాటిస్తున్న క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. యేసు క్రీస్తు జీవితం, త్యాగాలను స్మరించుకుంటూ 40 రోజుల పాటు ఉపవాసం, ప్రార్థన, ధ్యానంతో గడిపే ఈ పవిత్రమైన సమయం ప్రతి ఒక్కరిలో విశ్వాసాన్ని, కరుణను, ఆశను పునరుద్ధరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.మంత్రి నారా లోకేశ్ తన సందేశాన్ని ఫేస్‌బుక్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకున్నారు. ఆయన పోస్ట్‌పై క్రైస్తవ సంఘాల నుంచి సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. పలువురు నెటిజన్లు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

**నా దుడ్లతోనే మ్యాచ్ చూస్తిని.. నీవేమైనా ఇచ్చావా జగన్?: నారా లోకేశ్**

కొలంబోలో భారత్ -- పాక్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ కు ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హాజరైన విషయం తెలిసిందే. అయితే, ఈ పర్యటనకు మంత్రి లోకేశ్ ప్రభుత్వ నిధులు వాడారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ ఆరోపణలపై మంత్రి సెటైర్ వేశారు. పుష్ప సినిమా స్టైల్లో జవాబిచ్చారు.భారత్-పాక్ క్రికెట్ మ్యాచ్‌కు తాను ప్రభుత్వ ఖర్చుతో వెళ్లలేదని, సొంత డబ్బులతోనే వెళ్లానని స్పష్టం చేస్తూ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. వైసీపీ అనుకూల మీడియాలో వస్తున్న వార్తలను ఖండిస్తూ లోకేశ్ 'ఎక్స్' వేదికగా ఘాటు రిప్లై ఇచ్చారు."ఫ్లైట్ టికెట్టూ నాదే! మ్యాచ్ టికెట్టూ నాదే! నా దుడ్లతో నేను మ్యాచ్ చూస్తిని.. నీ దుడ్లు ఏమైనా ఖర్చు చేస్తినా జగన్?" అంటూ లోకేశ్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ సొమ్ముతో విదేశీ ప్రయాణాలు చేశానన్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

## విశాఖ తీరంలో నౌకాదళ విన్యాసాలు.. ఐఎన్ఎస్ సుమేధపై రాష్ట్రపతి, సీఎం ప్రయాణం

**ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ వేడుకలకు హాజరైన ద్రౌపది ముర్ము**

**వేడుకల్లో కదం తొక్కిన 71 యుద్ధ నౌకలు: ప్రత్యేక ఆకర్షణగా 19 విదేశీ నౌకలు**



విశాఖపట్నం: విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) వేడుకలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో పాటు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా నౌకాదళ సిబ్బంది నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆమె ఐఎన్ఎస్ సుమేధ యుద్ధ నౌకలో ప్రయాణించారు. రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. సముద్ర అలలపై వరుసగా నిలిచిన యుద్ధ నౌకలను వారు వీక్షించారు.

**71 యుద్ధ నౌకల విన్యాసాలు..**


ఈ ఫ్లీట్ రివ్యూలో భారత నావికాదళ సత్తాతో పాటు ప్రపంచ దేశాల నౌకలు కూడా కదం తొక్కాయి. ఆరు వరుసల్లో మొత్తం 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. భారత నేవీకి చెందిన 45 నౌకలతో పాటు కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ మరియు పరిశోధన నౌకలు ఇందులో పాల్గొన్నాయి. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ వంటి వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విశాఖ సముద్ర తీరం యుద్ధ నౌకల గర్జనలు, నావికాదళ విన్యాసాలతో సందడిగా మారింది. దేశ రక్షణలో నౌకాదళం పోషిస్తున్న కీలక పాత్రను ఈ వేడుక ప్రతిబింబించింది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# కాలుష్య నీడలో నివాస వెంచర్ ఏమిటి బాబు....



- రియల్ ఎస్టేట్ వెంచర్‌పై ఛందోలు ప్రజల్లో పెరుగుతున్న ఆందోళన
- అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారంటూ స్థానికులు గుప్పిస్తున్న విమర్శలు
- ఇప్పటికే నిర్వాహకులు రహస్య విక్రయాలు జరుపుతున్నారంటు ఆరోపణలు




రాయల్ జర్నలిజం (బాపట్ల జిల్లా ప్రత్యేక ప్రతినిధి) ఫిబ్రవరి 18 : ఛందోలు గ్రామం పరిసరాల్లో పరిశ్రమల సమీపంలో అభివృద్ధి చేస్తున్న 13 ఎకరాల నూతన రియల్ ఎస్టేట్ వెంచర్‌పై గ్రామస్తులు, భవిష్యత్ కొనుగోలుదారులు గంభీర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కాలుష్య ప్రభావాలపై పలుమార్లు అధికారులను కలిసినట్లు చెబుతున్న స్థానికులు, ఇదే ప్రాంతంలో నివాస ప్లాట్ల విక్రయం కొనసాగుతుండటంపై అనేక సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమల ఉద్గారాల ప్రభావం ఉన్న ప్రాంతంలో నివాస ప్రాజెక్ట్‌కు అనుమతి ఇవ్వడానికి అవసరమైన పర్యావరణ ప్రమాణాలు పూర్తిగా పరిశీలించబడ్డాయా? కాలుష్య నియంత్రణ మండలి నుంచి స్పష్టమైన నివేదిక ఉందా? దీర్ఘకాలిక ఆరోగ్య ప్రభావాలపై సమగ్ర అధ్యయనం జరిగిందా? అనే ప్రశ్నలు గ్రామంలో వినిపిస్తున్నాయి. ఇప్పటికే కాలుష్యం కారణంగా అనేక వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న ట్లు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరుగు ప్రజాసమస్యల పరిష్కార వేదిక లో స్థానికులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయటం కుడా జరిగింది ఈ నేపథ్యంలో, ఇలాంటి ప్రాంతంలో నివాస వెంచర్ ఎంతవరకు సమంజసం అన్న సందేహాలు తలెత్తుతున్నాయి.

సుమారు 13 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన ఈ అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తి లేఅవుట్ అనుమతులు ఉన్నాయా అనే అంశంపై ప్రజల్లో స్పష్టత లేదు. ప్రహరీ కంచె, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి వనరులు, విద్యుత్ సదుపాయాలు వంటి మౌలిక వసతులు ఏ దశలో ఉన్నాయి? అనుమతుల వివరాలు ప్రజలకు ఎందుకు బహిరంగంగా అందుబాటులో లేవు? ఇప్పటికే కాగితం పై ప్లాట్లు "లేఅవుట్" చూపి రహస్యంగా ప్లాట్లకు అడ్వాన్సులు తీసుకుంటున్నట్లు మరికొందరికి ఏకంగా అమ్మేస్తున్నట్లు, అధికారికంగా చూపేది ఒక "లేఅవుట్" ముసుకులో అమ్మే ప్లాట్లు మరో "లేఅవుట్" అని ప్లాట్ల లేఅవుట్ విషయంలో స్పష్టత లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే భాద్యత ఎవరు వహిస్తారు అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో కొందరు నిర్వాహకుల గత అనుభవాలు కూడా ప్రజలను ఆలోచింపజేస్తున్నాయి. స్థానిక వర్గాల సమాచారం ప్రకారం, గతంలో ఓ నిర్వాహక వర్గంతో సంబంధం ఉన్న కొన్ని భూసంబంధిత వ్యవహారాల్లో భూస్వాములు కోర్టును ఆశ్రయించిన సందర్భాలు ఉన్నట్లు తెలుస్తోంది. అడ్వాన్స్ చెల్లింపులు, రీ రిజిస్ట్రేషన్లు, అసైన్డ్ భూముల విక్రయాలు, పూర్తి మొత్తాల సెటిల్‌మెంట్, ఒప్పంద అమలు, అభివృద్ధి పనుల అమలుపై విభేదాలు తలెత్తినట్లు అప్పట్లో అనేక అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని చెబుతున్నారు. అయితే గుట్టలు గుట్టలుగా ఉన్న ఓ నిర్వాహకుని న్యాయ వివాదాలపై తుది పరిష్కారం ఏమైందన్నది ఇప్పటికీ ప్రజలకు స్పష్టంగా బహిర్గత కావలసి ఉంది.



ఇలాంటి నేపథ్యంతో ప్రస్తుత ఛందోలు వెంచర్ విషయంలో కూడా అన్ని అనుమతులు, ఒప్పంద నిబంధనలు, ఆర్థిక లావాదేవీలపై పూర్తి పారదర్శకత అవసరమని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. పరిశ్రమల సమీపంలో నివాస ప్లాట్ల విక్రయం ఆరోగ్యపరంగా ఎంతవరకు సురక్షితం అనే అంశంపై కూడా సమాధానాలు కోరుతున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టే మధ్యతరగతి కుటుంబాలు తమ జీవితపు పొదుపులనే నమ్ముకుంటాయి. పూర్తి పత్రాలు, అధికారిక అనుమతులు, ఆరోగ్య భద్రతపై స్పష్టత లేకుండా పెట్టుబడులు పెట్టడం భవిష్యత్తులో తీవ్రమైన ఇబ్బందులకు దారి తీసే ప్రమాదం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. భూస్వాములు, కొనుగోలుదారులు ఇద్దరూ ఒప్పంద నిబంధనలు, చెల్లింపుల రికార్డులు, మరియు అధికారిక అనుమతులను పూర్తిగా ధృవీకరించుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ప్రజల ఆరోగ్యం మరియు ఆర్థిక భద్రత దృష్ట్యా సంబంధిత శాఖలు తక్షణమే సమగ్ర పరిశీలన చేపట్టి, అన్ని వివరాలు ప్రజలకు బహిరంగంగా వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే భవిష్యత్తులో తలెత్తే సమస్యలకు బాధ్యత ఎవరిది అనే ప్రశ్న ఎదురవుతోందని వారు అంటున్నారు.



ఈ అంశాలపై నిర్వాహక వర్గం మరియు సంబంధిత అధికారులను సంప్రదించగా ఇప్పటివరకు అధికారిక స్పందన లభించలేదని సమాచారం. వెంచర్ విషయం లో జరుగుతున్న అక్రమం ను ముందస్తుగా ప్రజలు హెచ్చరిస్తున్నా అధికారులు పట్టించుకోకపోతే నైతిక భాద్యత ఎవరిది?

# ఉత్తమ సేవలకు రోటరీ పురస్కారాలు

రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 18: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులను రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని రోటరీ కళ్యాణ మండపం నందు మంగళవారం రాత్రి రోటరీ క్లబ్ బాపట్ల అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్ సారధ్యంలో రోటరీ సేవా పురస్కారాలను 3150 రోటరీ గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ పి రాఘవయ్య చేతులు మీదుగా రోటరీ సేవా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ఏ.వి.వి ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న యడ్ల సత్యవతిని, బేతనీకాలనీ సచివాలయం నందు వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న మేక సుబ్బారావును, దగ్గుమల్లి



వారిపాలెం లో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న జీ వెంకటరమణను, పోస్టల్ అసిస్టెంట్ గా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్న బత్తుల నాగేశ్వరరావును, ఉత్తమ పోస్ట్ ఉమెన్ గా అందరి మన్నలను పొందుతున్న జి నాగజ్యోతి లను దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించి, రోటరీ సేవా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కోశాధికారి కొత్త సుబ్బారావు, ఒకేషనల్ అవార్డ్స్ చైర్మన్ సిహెచ్ వెంకటేశ్వరరావు, రోటరీ సీనియర్ సభ్యులు హరిబాబు, బూర్లే రామ సుబ్బారావు, రమేష్ బాబు, ఉపేంద్ర గుప్తా, జిట్టా శ్రీనివాసరావు, ఖాసిం, జెవి కృష్ణారావు, కొల్లా శ్రీనివాసరావు, తోట కృష్ణ, సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లాలో రబీ సీజను కు సరిపడా యూరియా అందుబాటులో ఉంది : జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

రాయల్ జర్నలిజం (బాపట్ల),ఫిబ్రవరి 18 : బాపట్ల జిల్లాలో రబీ సీజను కు సంబంధించి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రబీ సీజన్ కు సంబంధించి నేటి నుండి రాబోయే 21 రోజులకుగాను 7382 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉదన్నారు. ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలలో 1345 మెట్రిక్ టన్నులు, రైతు సేవ కేంద్రాలలో 705 మెట్రిక్ టన్నులు, జిల్లా సహకార మార్కెటింగ్ సోసైటీలలో 136 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ రిటైల్ వ్యాపారుల దగ్గర 2245 మెట్రిక్ టన్నులు మార్క్ ఫెడ్ గోదాములలో 2718 మెట్రిక్ టన్నులు టోకు వ్యాపారుల దగ్గర 204 మెట్రిక్ టన్నులు కంపెనీ గోదాములలో 29 మెట్రిక్ టన్నుల యూరియా, ఎరువులు రైతాంగానికి అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266.50.యూరియా ను ధరకు మించి విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడుతుందని కలెక్టర్ అప్రకటనలో తెలిపారు.




# 22న ఖాదర్ మస్తాన్ స్వామి వార్షిక ఆరాధన



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 18:ఈనెల 22న మండలంలోని పందిళ్ళపల్లి గ్రామం నందలి పాతూరులోని శ్రీ మహనీయ ఆశ్రమంలో ఖాదర్ మస్తాన్ స్వామి 77వ వార్షిక ఆరాధన జరుతు న్నట్లు శ్రీ నిత్యానంద స్వాములవారి శిష్యబృందం బుధవారం ఒక ప్రకటనలా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 7 గంటలకు అఖండ దీపారాధన, పూజ, 10 గంటల నుండి మీసాలవారిపాలెం ఆశ్రమ గురుభక్తులచే భజన కార్యక్రమములు, మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు అన్నదాన కార్యక్రమము, మధ్యాహ్నం 2 గంటలకు ఆధ్యాత్మిక ప్రవచనములు, రాత్రి 7 గంటలకు ఆశ్రమము వద్ద కోలాట ప్రదర్శన, రాత్రి 9 గంటలకు మేళతాళాలతో స్వామివారి ఊరేగింపు నిర్వహించబడునని, కార్యక్రమములో సాధు, సజ్జన శిష్యబృందము, భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు తెలియజేశారు.

# సుస్థిర వ్యవసాయ పద్ధతులపై శిక్షణా కార్యక్రమం




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 18: హైడ్రోపోనిక్స్ మట్టి లేని సాగు, నీటి స్మార్ట్, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై శిక్షణా కార్యక్రమంను డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల నందు ప్రారంభించారు. బుధవారం ఈ కార్యక్రమంను కళాశాల అసోసియేట్ డాక్టర్ డిడి స్మిత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ వయసు ఛాన్సలర్ డాక్టర్ శారద జయలక్ష్మి, విశిష్ట అతిథిగా డీన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డాక్టర్ ఎ మణి, డైరెక్ట్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ జి శివన్నారాయణ, అసోసియేట్ డీన్ అగ్రికల్చరల్ కాలేజీ డాక్టర్ పి ప్రసన్నారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా శారద జయలక్ష్మి మాట్లాడుతూ హైడ్రోఫోనిక్స్ మట్టి లేని సాగు వల్ల తక్కువ నీటి వినియోగంతో పంటను పండించుకోవచ్చు అని అందువల్ల రైతులు మంచి ఆదాయం పొందుటకు వీలుంటుందని తెలిపారు. యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్నటువంటి 18 కాలేజీలు 33 రీసెర్చ్ స్టేషన్లలో ఇన్స్టాలేషన్ చేయవలసిందిగా ఆమె తగిన సూచనలు జారీ చేయటం జరిగిందన్నారు. 13 మంది కృషి విజ్ఞాన్ కేంద్ర శాస్త్రవేత్తలు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ కృపావతి, డాక్టర్ జి.రవిబాబు, డాక్టర్ బి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ఎస్ విష్ణువర్ధన్, డాక్టర్ కే లావణ్య, డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ డి విజయ్ కుమార్, డాక్టర్ ఏ అశోక్ కుమార్ , బోధనేతర, బోధన సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో హౌసింగ్ లేవుట్ల అసంబద్ధత



రాయల్ జర్నలిజం (మార్కాపురం)ఫిబ్రవరి 18 : ఏపీ అసెంబ్లీ,అమరావతి. ఈరోజు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో గత ప్రభుత్వంలో వైసిపి పాలనలో జరిగిన హౌసింగ్ లేఅవుట్ల లో అసంబద్ధ కేటాయింపులపై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నా నియోజకవర్గంలో నాలుగు మండలాలు రెండు మున్సిపాలిటీలు ఉన్నాయని గత ప్రభుత్వ హయాంలో జగనన్న లేఅవుట్లు అని 14,280 హౌస్ ప్లాట్లు ఇచ్చారని కానీ వీటిలో 6,400 లబ్ధిదారులతో మాత్రమే ఫిల్ చేశారని మిగిలిన 7,870 ఫ్లాట్లు ఖాళీగా ఉంచారని వీటిలో కనీసం ఇండ్లు,పునాదులు కూడా కట్టలేదని ఈ ఫ్లాట్లు అన్ని ఇప్పటికీ ఖాళీగా ఉన్నాయని ఇప్పటికైనా సంబంధిత మంత్రివర్యులు ఈ కాళీ ప్లాట్లను రద్దుపరిచి నూతన లబ్ధిదారులకు అందజేస్తే ప్రజలకు మంచి చేకూరుతుందని తద్వారా ప్రభుత్వ ఖజానా కూడా మంచి జరుగుతుందని హౌసింగ్ మంత్రివర్యులు దానికి సంబంధించిన ఉత్తర్వులు ఇవ్వాలని శాసనసభ సాక్షిగా కోరారు.

# ఈ - క్రాప్ పరిశీలించిన జాయింట్ కలెక్టర్



రాయల్ జర్నలిజం ( చీమకుర్తి) ఫిబ్రవరి 18 : జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి బుధవారం చీమకుర్తి మండలంలో పర్యటించారు. చంద్రపాడు గ్రామంలో వేసిన శనగ పంటను ఈ - క్రాప్ చేసిన విధానాన్ని పరిశీలించారు. ఈ - పంట సూపర్వైజరీ చెక్ లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆమె క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న పొగాకు రైతులతోనూ జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. సాగులో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె వెంట వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ బాబు, స్థానిక అధికారులు ఉన్నారు.

# పది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 18:బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజ్ 1999-2000 పదవ తరగతి పూర్వ విద్యార్థులు రజతోత్సవం సందర్భంగా వేటపాలెం బాలికోన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు 146 మందికి పరీక్షా సామాగ్రి అయిన రైటింగ్ ప్యాడ్లు, పెన్నులు బుధవారం పంపిణీ చేశారు. విద్యార్థులందరూ బాగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని పూర్వ విద్యార్థుల ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల తరపున అందె కుమార్, పొన్నూరు రవి, అవ్వారు మోహన్ రావు, అందె మోహన్, కె. భరత్ కుమార్, ఐనాల మధు, షేక్ షఫీ, సంతోష్, సుందర్ రాజు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలను వీక్షించిన బీబీహెచ్ విద్యార్థులు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 18: చట్ట సభల పట్ల విద్యార్థులలో అవగాహన పెంచే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు ఆదేశాల మేరకు అమరావతిలో గల శాసనసభ సందర్శకుల గ్యాలరీ నుంచి సభా కార్యకలపాలను వేటపాలెం బండ్ల బాపయ్య జూనియర్ కాలేజీ హైస్కూల్ విభాగము నందలి 9, 10 వ తరగతి విద్యార్థులు బుధవారం వీక్షించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమానికి హైస్కూల్ సెక్షన్ నుండి ఉపాధ్యాయులు భీమవరపు సుబ్బారావు, గుంటూరు పుష్పలత విద్యార్థులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీరాల ఎంఎల్ఏ మద్దులూరి మాలకొండయ్యని కలిసి ముచ్చటించడం జరిగింది. విద్యార్థి దశ నుంచే రాజకీయ చైతన్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించికోవాలని, చట్టసభల పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా బాధ్యతాభావం పెరుగుతుందని ఎమ్మెల్యే సూచించారు. ఈ అవకాశం కల్పించినందుకు బండ్ల బాపయ్య విద్యా సంస్థల యాజమాన్యం, కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి, స్పీకర్ అయ్యన్న పాత్రుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా దర్బార్ - గ్రీవెన్స్



రాయల్ జర్నలిజం (మంగళగిరి) ఫిబ్రవరి 18 :
తేదీ: 18-02-2026 న ఈరోజు మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా దర్బార్ - గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణ రెడ్డి మరియు రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ శ్రీ దామచర్ల సత్య ప్రతి వినతి పత్రాన్ని ఓపికగా విని, సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు

# జెండర్ రిసోర్స్ కేంద్రం ప్రారంభం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 18:
మండలంలోని దేశాయిపేట పంచాయతి నీలకంఠపురంలో జెండర్ రిసోర్స్ సెంటర్‌ను చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య చేతుల మీదగా బుధవారం ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జెండర్ వనరుల కేంద్రం ద్వారా జెండర్ సమస్యలు పరిష్కరించడంలో సీఎల్ఎఫ్ లకు మద్దతు అందించే దానికి బ్లాక్ స్థాయిలో కమిటీల ద్వారా, చివరి మైలు వరకు, అట్టడుగున ఉన్న ఫీల్డ్ నుండి వచ్చిన సమస్యలు, లింగ ఆధారిత కేసులను పరిష్కరించడమే కాకుండా వారి హక్కులు కోసం క్రియాశీల మద్దతు కోసం పనిచేయడం జరుగునని, జెండర్ వనరుల కేంద్రం ద్వారా మహిళలకు ప్రత్యక్షముగా పరోక్షముగా రెండు రకాల సేవలను అందిస్తుందని, సహాయం కోరుతున్న వ్యక్తికి వారు కోరిన అన్ని సంబంధిత విషయాలపై సమాచారాన్ని అందించడం, బాధితులకు ఎఫ్.ఐ.ఆర్/డి.ఐ.ఆర్ /ఎస్ సి.ఆర్ ను నమోదు చేయడం లేదా తగిన న్యాయస్థానంలో కేసు దాఖలుచేయడంలో వ్యక్తికి సహామము అందించడం, పరిష్కార మర్గాలును సులభతరం చేయడం, న్యాయపరమైన భాధ్యతలు, హక్కుల గురించి జనహనణ్యంపులను నిర్వహించటం, సామాజిక భద్రతా పథకాలను వ్యక్తులకు అందేటట్లు చేయటం, విపి నుండి బయటపడిన వారిని పోలీస్ స్టేషన్లకు, సెంటర్లకు, ఆసుపత్రులకు, కౌన్సెలర్ కేంద్రాలకు, వన్ స్టాప్, న్యాయవాదులు, డబ్ల్యూసీడి మొదలైనవాటికి అనుసంధానం చేయుట, వెళ్ళేటట్లు చేయుట, ప్రాథమిక కౌన్సెలింగ్, వైద్య సేవలను అందించుట జరుగుతుందని తెలిపారు. అనంతరం ఐడిపి పథకం ద్వారా రెండు కారులు, పీఎంఎఫ్ఎంఈ ద్వారా వేరుశెనగ మెషిన్, ఈజీజీ కార్ట్ -2, కారం మిల్లు, పిండిమరకు సంబంధించి రెండు కోట్ల నలబై లక్షల రూపాయల చెక్కును మహిళలకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ -- వెలుగు పిడి బి. సింగయ్య, మండల పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు, సీనియర్ నాయుకులు వీరభద్రయ్య, పార్టీ అధ్యక్షులు మాచర్ల సాంబశివరావు, జిల్లా జెండర్ డిపిఎం మేనేజర్ సనిత, ఏపీఎం కాటి అంజిబాబు, చీరాల మండల ఏపిఎం కడెం మధుసుధనరావు, సిసిలు అనురాధ, విజయలక్ష్మి, చిన్నయ్య, వివోఏలు, జెండర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# వన్ నేషన్- వన్ సబ్‌స్క్రిప్షన్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న శివాజీ



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 18: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, స్వయం ప్రతిపత్తి కళాశాలల గ్రంథపాలకుల కోసం "వన్ నేషన్ -వన్ సబ్‌స్క్రిప్షన్ " అంశంపై రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌ను గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో బుధవారం నిర్వహించగా ఒంగోలులోని రైజ్ కృష్ణసాయి గాంధీ గ్రూప్ ఆఫ్ ఇన స్టిట్యూషన్స్ గ్రంథపాలకులు డా. నాసిక భవాని వర శివాజీ పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థులు, అధ్యాపకులకు సమానమైన శాస్త్రీయ వనరుల ప్రాప్తి కల్పించడం ప్రధాన ఉద్దేశ్యంగా జరుగగా జాతీయ స్థాయి ఈ-వనరుల ప్రాప్తి విధానం, సబ్‌స్క్రిప్షన్ నమూనాలు, డిజిటల్ లైబ్రరీ నిర్వహణ, ఓఎన్జీఎస్ అమలు విధానాలపై నిపుణులు వివరంగా చర్చించారు. జాతీయ స్థాయి డిజిటల్ వనరుల వినియోగం, కేంద్ర సబ్‌స్క్రిప్షన్ వ్యవస్థ ప్రయోజనాలు, పరిశోధనాభివృద్ధికి అవసరమైన సమాచార సేవలపై విస్తృత అవగాహన లభించిందని శివాజీ తెలిపారు. ఈ సందర్భంగా రైజ్ కాలేజీ చైర్మన్ ఇస్కాల రంగమన్నార్, ప్రిన్సిపాల్ డా. కె.వి. సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు, అధ్యాపకేకేర సిబ్బంది శివాజీకి అభినందనలు తెలియజేశారు.

# జాతీయ స్థాయి పోటీలలో రాణించిన సెయింట్ ఆన్స్ జట్లు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 18:
ఇటీవల వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటిలో నిర్వహించిన జాతీయ స్థాయి యూత్ పెస్టివల్ నందు స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి జట్లు రన్నర్స్‌గా గెలుపొందినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్. లక్ష్మణరావు తెలిపారు. కాలేజీలో బుధవారం జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. కె. జగదీష్ బాబు మాట్లాడుతూ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలలో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి జట్టు పాల్గొన్న 46 జట్లతో పోటీపడి ఫైనల్స్ లో యస్ఆర్ఎన్ జట్టుతో ఆడి రన్నర్స్‌గా నిలచి నగదు బహుమతి పొందినట్లు తెలిపారు. ఈ జట్టులో ఆర్.రమణ, జి.వి.ఆర్. తేజా రెడ్డి, కె. ఆంద్రూస్, జి. మైకేల్, కె. డాని, కె. సాయి కుమార్, యం రెంవంత్ వెంకట మణి కుమార్ పాల్గొన్నట్లు కళాశాల వ్యాయామ అధ్యాపకులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. తైక్వాండో పోటీలలో షాహిద్, అభిరామ్ బంగారు పతకాలను, అభిరామ్ సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భమగా వాలీబాల్ జట్టు, తైక్వాండో జట్టుకు అభినందనలు తెలియజేశారు.

# స్పెషల్ ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ క్యాంపు నిర్వహణ



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 18:
మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ కొనిజెటినగర్ గవర్నమెంట్ స్కూల్ నందు యానాదుల (గిరిజన) యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం గిరిజన స్పెషల్ ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ క్యాంపు నిర్వహించారు. కొనిజేటినగర్ కొత్త కాలువకట్టపై డబ్బాలు ఏరుకుంటూ గుడిసెలు వేసుకుని ఆధార్ లేక ఇబ్బంది పడుతున్నారని పోట్లూరి శ్రీను యూత్ ఫెడరేషన్ దృష్టికి తీసుకునిరాగా గిరిజన స్పెషల్ ఆధార్ క్యాంపు ఏర్పాటు చేయటం జరిగింది. 40 కుటుంబాలకు చెందిన 60 మందికి కోసం ఆధార్ లో మార్పులు, చేర్పులు, ఆధార్ లేనివారికి ఎన్రోల్మెంట్ చేపించటం జరిగినది. ఈ ఆధార్ క్యాంపు 2 రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది. వేటపాలెం మండలంలో గిరిజనులకు ఆధార్ సమస్య ఎక్కువ ఉంటే ఇంకా వారం రోజులు పాటు పొడిగించటం జరుగుతుంది. ఆధార్ పోగుట్టుకున్నవారు, ఇంతవరకు ఆధార్ లేనివారు యానాదులు యూత్ ఫెడరేషన్ దృష్టికి తీసుకొని వచ్చినట్లుతే ఆధార్ పొందుటకు తగిన సహాయం చేయగలం అని బాపట్ల జిల్లా యానాదులు గిరిజన యూత్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్ అన్నారు. మండలంలో యానాది కాలనీలలో ఆధార్ లేని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్, ప్రధాన కార్యదర్శి గంధళ్ల నరేష్, సంయుక్త కార్యదర్శి ఇండ్ల సుధాకర్, మండల మహిళా అధ్యక్షురాలు రాపూరి అల్లూరమ్మ, పోట్లూరి శ్రీను, పొన్నం జాలయ్య పాల్గొన్నారు.

# నిరంతరాయంగా విద్యుత్ అందిచడమే లక్ష్యం

రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 18:
ప్రజలకు నిరంతరాయమైన నాణ్యమైన విద్యుత్తును అందించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తెలిపారు. మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీ గౌడ్ పాలెం నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ ట్రాన్స్ఫార్మర్‌ను చీరాల శాసనసభ్యులు ఎం ఎం. కొండయ్య బుధవారం స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించే క్రమంలో కూటమి ప్రభుత్వం ఇటీవల బడ్జెట్ లో సైతం పెద్ద ఎత్తున విద్యుత్ రంగానికి కేటాయిపులు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక ఇదే క్రమంలో సోలార్ వినియోగంపైన ప్రజలు దృష్టి సారించాలని ఆయన సూచించారు. 2 కిలో వాట్స్ నుంచి 3 కిలో వాట్స్ సామర్థ్యం గల సోలార్ ప్యానెల్స్ పెట్టుకుంటే కేంద్ర ప్రభుత్వం రూ. 60,000 నుంచి రూ. 78,000 వరకు సబ్సిడీ ఇస్తుందన్నారు. సోలార్ ప్యానెల్స్ ద్వారా మన అవసరాలకన్నా ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి అయితే ఆ విద్యుత్ ను ప్రభుత్వానికి అమ్ముకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో చీరాల విద్యుత్ శాఖ ఈ థామస్, వేటపాలెం విద్యుత్ అధికారులు పెరుగు శ్రీనివాసరావు , ఏఈలు భాస్కర్ , వేదవ్యాస్, పందిళ్ళపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బాలచంద్ర, మండల అధ్యక్షులు సీతారామాంజనేయులు, రామన్నపేట గ్రామ పార్టీ అధ్యక్షు ఉమ్మిటి శంకర్, చప్పిడి వెంకట్రావు, జనసేన నాయకులు ఆర్కే నాయుడు, పసుపులేటి సాయి, కూటమి నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, పంపిణీ ముహూర్తం ఫిక్స్ - మార్గదర్శకాలు..!




హైదరాబాద్:తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ లబ్దిదారులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఇళ్ల మంజూరు.. పంపిణీ ముహూర్తం ఫిక్స్ చేసింది. ఈ మేరకు అధికారులకు మార్గదర్శకాలు ఖరారు చేసింది. హైదరాబాద్ పరిధిలోని లబ్ది దారులకు ఇళ్ల మంజూరు పైన తాజా సమీక్ష లో నిర్ణయం తీసుకున్నారు. నగరంలోని మూడు కార్పొరేషన్ల పరిధిలోని అర్హులందరికీ ఇళ్లను త్వరలోనే ఇస్తామన్నారు. ఈ మేరకు లబ్దిదారులను ఎంపిక చేసే ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంపై కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్ల పరిధిలోని అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలని తాజాగా జరిగిన సమీక్షలో మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు లబ్దిదారులను ఎంపిక చేసే ప్రక్రియను చేపట్టాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ పరిధిలో సొంత జాగా ఉండి ఇళ్లు కట్టుకోవాలనుకునేవారికి ఇళ్లను మంజూరు చేయనున్నారు. ఈ నెలాఖరులోనే విడుదల చేస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు.గ్రేటర్ పరిధిలోని అర్హులైన లబ్దిదారులకు ఇళ్ల మంజూరు పైన మంత్రి శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్‌తో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల పరిధిలోని ప్రజలకు త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించారు. లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను త్వరలోనే పూర్తి చేసేందుకు ఆదేశాలు జారీ చేసారు.ఇక నగరంలో అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం తిరిగి చేపడతామని, వాటిని వీలైనంత త్వరగా లబ్దిదారులకు అందించే చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పొంగు లేటి వెల్లడించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీల నిర్మాణాలకు స్థలాల సేకరణ ప్రక్రియపై అధికారులతో చర్చించారు. హైదరాబాద్‌లోని లబ్దిదారులకు వారు నివాసం ఉంటున్న ప్రాంతాల్లోనే 5 నుంచి 10 అంతస్తుల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి అందించనున్నారు. సిటీకి దూరంగా ఇస్తే వారి జీవనోపాధికి దెబ్బతింటుందనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.కాగా, హైదరాబాద్ పరిధిలో స్థలాలు ఉన్నవారికి నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు పొంగులేటి ప్రకటించారు. దాదాపు 28 వేల మందికి వీటిని అందించ నున్నట్లు చెప్పారు. ఇక నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయి ఇప్పుడు మళ్లీ మొదలుపెడితే హౌసింగ్ కార్పొరేషన్ సాయం చేస్తుందన్నారు. వచ్చే కేబినెట్ సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ గురించి కీలక నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేసారు.

# హైదరాబాద్ టీటీడీ ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు.. ఈనెల 26 వరకు నిత్యం వాహనసేవలు



హైదరాబాద్: హైదరాబాద్ టీటీడీ ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. మంగళవారంతో ప్రారంభమైన ఉత్సవాలు ఈనెల 26 వరకు కొనసాగనున్నాయి. ధ్వజారోహణంతోపాటు ప్రారంభమైన శ్రీవారి ఉత్సవాలు.. ఈనెల 26న ధ్వజారోహణంతో ముగియనున్నాయి. ఇక ఏ రోజు ఏ రకమైన వాహనసేవలు జరగనున్నాయి.. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎలాంటి కార్యక్రమాలు జరగనున్నాయి అనేది ఈ స్టోరీలో చూద్దాం.హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. శాస్త్రోక్తంగా ధ్వజారోహణంతో ప్రారంభం కానున్న వాహన సేవల వివరాలను వెల్లడించాయి. మంగళవారం ఉదయం 10.30 గంటలకు ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మంగళ వాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణల మధ్య అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా గరుత్మంతుడిని శాస్త్రోక్తంగా కొత్త వస్త్రంపై లిఖించి.. ప్రత్యేక పూజలు చేపట్టి.. ఆ తర్వాత ధ్వజస్తంభంపై ప్రతిష్టించారు.ధ్వజారోహణం అంటే 18 గణాలను.. ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం అని అర్థమని పండితులు తెలిపారు. జూబ్లీహిల్స్ ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు.. రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు వాహన సేవలను నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 17వ తేదీ నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు రకరకాల వాహన సేవలు, కార్యక్రమాలు జరగనున్నాయి.ఫిబ్రవరి 17వ తేదీన ఉదయం ధ్వజారోహణం నిర్వహించనున్నారు. మేష లగ్నం ఉదయం 10.30 గంటల నుంచి 11.00 గంటల వరకు ధ్వజారోహణం జరగనుంది. అదే రోజు రాత్రి పెద్దశేష వాహనం నిర్వహిస్తారు. ఫిబ్రవరి 18వ తేదీన ఉదయం చిన్నశేష వాహనం.. రాత్రి హంస వాహన సేవ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 19వ తేదీన ఉదయం సింహ వాహనం.. రాత్రి ముత్యపుపందిరి వాహనంలో ఊరేగిస్తారు.ఫిబ్రవరి 20వ తేదీన ఉదయం కల్పవృక్ష వాహనంతోపాటు.. రాత్రి సర్వభూపాల వాహన సేవ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 21వ తేదీన ఉదయం మోహినీ అవతారంలో పల్లకీ ఉత్సవం నిర్వహించనుండగా.. రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు గరుడ వాహన సేవలో ఊరేగిస్తారు. ఫిబ్రవరి 22వ తేదీన ఉదయం హనుమంత వాహనంతోపాటు.. రాత్రి గజ వాహనం ఉంటుంది. ఫిబ్రవరి 23వ తేదీన ఉదయం సూర్యప్రభ వాహనంతోపాటు.. రాత్రి చంద్రప్రభ వాహన సేవ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 24వ తేదీన ఉదయం రథోత్సవంతో పాటు.. రాత్రి అశ్వవాహన సేవ నిర్వహిస్తారు.ఫిబ్రవరి 25వ తేదీన ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు. ఆ తర్వాత సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ధ్వజావరోహణం ఉంటుంది. ఇక చివరగా ఫిబ్రవరి 26వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు పుష్పయాగంతో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ వార్షిక ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిత్యం వాహనసేవల ముందు కోలాటాలు.. భజన కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను కూడా ఆలపించనున్నారు.

# వేలి ముద్రగాళ్లు కూడా సీఎం అవుతారు.. కష్టపడితే కానీ ఐఏఎస్, ఐపీఎస్‌లు కాలేరు: కొండా సురేఖ



హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ మరోసారి వార్తల్లో నిలిచారు. వేలి ముద్రగాళ్లు కూడా సీఎంలు అవుతారు అంటూ కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. చాలా కష్టపడి ఐఏఎస్, ఐపీఎస్‌లు అయిన వారు కూడా చివరికి తాము చెప్పింది వినాల్సి వస్తుందని కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెను సంచలనంగా మారాయి.తెలంగాణ రాజకీయాల్లో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు అటు కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి తీవ్ర నష్టాన్ని తెస్తున్నాయి. గతంలో సినీ నటుడు నాగార్జున, ఆయన కుటుంబ సభ్యులపై తీవ్ర విమర్శలు చేసి పెను దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంగళవారం రోజున ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన 10వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ.. సంచలన వ్యాఖ్యలకు తెరతీశారు.తాము రాజకీయ నేతలమని పేర్కొన్న కొండా సురేఖ.. రాజకీయాల్లో వేలు ముద్రగాళ్లు కూడా సీఎం అవుతారని చేసిన వ్యాఖ్యలు తీవ్ర సంచలనంగా మారాయి. ఎంతో కష్టపడితే గానీ ఐఏఎస్, ఐపీఎస్‌లు కాలేరని.. ఎంత కష్టపడి ఐఏఎస్, ఐపీఎస్‌లు అయినా చివరికి తాము చెప్పింది వినాల్సిందేనని కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.గత 10 ఏళ్లలో తెలంగాణ హరితాభివృద్ధికి ఎఫ్‌సీఆర్ఐ కీలక వేదికగా మారిందని తెలిపారు. అడవులను పరిరక్షించడం, వాతావరణ మార్పుల నియంత్రణ, జీవ వైవిధ్య సంరక్షణలో నైపుణ్యం కలిగిన యూత్‌ను తయారు చేయడంలో ఎఫ్‌సీఆర్ఐ సంస్థలో ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు. విద్యా ప్రమాణాలు, పరిశోధన, మౌలిక వసతులు చాలా అభివృద్ధి చెందినట్లు పొగడ్తల వర్షం కురిపించారు.

# మెదక్ కలెక్టర్‌కు 6 నెలల జైలు శిక్ష.. హైకోర్టు సంచలన తీర్పు



హైదరాబాద్: ఓ భూ వివాదం పరిష్కారం విషయంలో హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించినందుకు గాను మెదక్ జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ హైకోర్టు జైలు శిక్ష విధించింది. భూమి పంచాయితీలో ఇరు పక్షాలకు నోటీసుల పంపి వివాదాన్ని పరిష్కరించాలని కోర్టు గతంలో ఆదేశించిగా.. కలెక్టర్ ఉద్దేశపూర్వకంగా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ 6 నెలల జైలు శిక్షతో పాటు రూ.2 వేల ఫైన్ విధించారు.మెదక్ జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ కలెక్టర్ రాహుల్ రాజ్‌కు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం 6 నెలల జైలు శిక్షతో పాటు రూ. 2 వేల ఫైన్ విధించింది. ఆస్తి హక్కులకు సంబంధించి రెండు పక్షాలకు నోటీసులు పంపి భూ వివాదాన్ని పరిష్కరించాలని కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు ఈ మేరకు శిక్షను విధిస్తూ తీర్పును విలువరించింది. ఈ తీర్పు ప్రస్తుతం సంచలనంగా మారింది.వివరాల్లోకి వెళితే.. మెదక్ జిల్లా చేగుంట మండలం బోనాల్ గ్రామం సర్వే నంబర్ 284/ఎ/2లో 2.22 ఎకరాల భూమి హక్కులకు సంబంధించి వివాదం నడుస్తోంది. ఈ వివాదంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కలెక్టర్ అమలు చేయకపోవడాన్ని సవాలు చేస్తూ నల్లవెల్లి లక్ష్మి అనే మహిళ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ మంగళవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. లక్ష్మి తన తాత ఊషయ్య భూమిని మ్యుటేషన్ చేసి పట్టాదారు పాస్‌బుక్ జారీ చేయాలని పెట్టుకున్న అర్జీపై స్పందించకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు.ఆ దరఖాస్తును పరిశీలించి చట్టప్రకారం ఉత్తర్వులు వెలువరించాలని తెలంగాణ హైకోర్టు 2022 ఆగస్టులో జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. అయితే పిటిషనర్ తాత ఊషయ్య భూమిని గతంలోనే మల్లయ్య, గంగయ్య, నారాయణ అనే వ్యక్తులకు సాదాబైనామా ద్వారా విక్రయించారని ఎమ్మ?ర్వో, ఆర్ఐ ఇచ్చిన నివేదికను పరిశీలించి కలెక్టర్ ఆమె దరఖాస్తును రిజెక్ట్ చేశారు. దీనిపై పిటిషనర్ మళ్లీ హైకోర్టును ఆశ్రయించగా ఇరుపక్షాలకు నోటీసులు జారీ చేసిన తర్వాతే సాదాబైనామా, రెగ్యులరైజింగ్ ప్రొసీడింగ్లను ఊషయ్య నుంచి భూమి కొనుగోలు చేసినవారి నుంచి తెప్పించుకొని పరిశీలించాక తుది ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించింది. కేవలం ఎమ్మార్వో, ఆర్ఐ నివేదికల ఆధారంగా అప్లికేషన్ తిరస్కరించటం చెల్లదంటూ హైకోర్టు తేల్చి చెప్పింది. అయినా ఇరుపక్షాలకు నోటీసులు ఇవ్వకుండా.. పిటిషనర్ లక్ష్మి అభ్యర్థనను కలెక్టర్ తిరస్కరించటంపై అభ్యంతరం వ్యక్తం చేసింది.దీనిపై న్యాయమూర్తి లక్ష్మణ్ స్పందిస్తూ.. ప్రభుత్వ సహాయ న్యాయవాది సమర్పించిన రికార్డుల్లో పిటిషనర్‌కు కలెక్టర్ నోటీసులు ఇచ్చినట్లు ఉన్నా.. దానికి ఎలాంటి ఆధారాలను చూపలేదని వ్యాఖ్యనించారు. వాట్సప్ ద్వారా నోటీస్ పంపామని చెప్పినా.. ఆ విషయాన్ని కౌంటరులో ప్రస్తావించలేదని న్యాయమూర్తి పేర్కొన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాహుల్ రాజ్ ఉద్దేశపూర్వకంగా హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించినట్లు స్పష్టమవుతోందని.. ఈ మేరకు కలెక్టర్‌కు 6 నెలల జైలు శిక్ష, రూ.2 వేల ఫైన్ విధిస్తున్నట్లు తీర్పు వెలువరించారు. అయితే కలెక్టర్ అప్పీలు చేసుకోవడానికి కోర్టు తీర్పు అమలును 4 వారాలపాటు నిలిపివేస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేశారు.

# ప్రాణం తీసిన ట్యాబ్లెట్.. మాత్రలు ఇలా అస్సలు వేసుకోకండి



అమరావతి :పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్ ఓవర్ డోస్ కారణంగా సూర్యాపేట జిల్లాలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. కాలు నొప్పితో బాధపడుతున్న కనకయ్య అనే వ్యక్తి అతిగా మాత్రలు వేసుకోవటం వల్ల చనిపోయాడు. ఈ ఘటనతో కనకయ్య కుటుంబంలో విషాదం అలుముకుంది. కాగా, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మాత్రలు వేసుకోవద్దని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. ట్యాబ్లెట్ ఓ వ్యక్తి ప్రాణం తీశాయి. కాలు నొప్పి తగ్గేందుకు అధిక మోతాదులో మాత్రలు వేసుకున్న వ్యక్తి హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. దీంతో అతడి కుటుంబంలో విషాదం అలుముకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భగత్‌సింగ్ నగర్ కాలనీకి చెందిన పుల్లూరి కనకయ్య కూలీగా జీవనం సాగిస్తున్నాడు. గతంలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో కనకయ్య కాలు విరిగింది. దీంతో డాక్టర్లు సర్జరీ చేయగా.. ఆ తర్వాత కోలుకున్నాడు.అయితే కొద్ది రోజుల క్రితం అదే కాలుకు గాయమైంది. అప్పటి నుంచి భరించలేని నొప్పితో కనకయ్య బాధపడుతున్నాడు. ఈ నొప్పిని భరించలేక ఈనెల 16న కనయయ్య అధిక మోతాదులో పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్లు వేసుకున్నాడు. మాత్రలు వేసుకున్న రెండు గంటల తర్వాత నీరసంగా ఉందని కుటుంబ సభ్యులకు చెప్పాడు. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స కోసం గవర్నమెంట్ హాస్పిటల్ తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మరుసటి రోజు మరణించాడు. అధిక మోతాదులో ఫెయిన్ కిల్లర్ మాత్రలు వేసుకోవడం వల్లే కనకయ్య మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. కాగా, ఈ ఘటన కనకయ్య కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది.డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి మందులు వేసుకోకూడదని వైద్యులు చెబుతున్నారు. చాలా మంది మెడికల్ షాపులకు వెళ్లి డాక్టర్ సూచించకుండానే మాత్రలు తెచ్చి వేసుకుంటారని అది సరైంది కాదని అంటున్నారు. కొన్నిసార్లు మాత్రలు అధిక డోస్‌లో వేసుకోవటం వల్ల ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. కచ్చితంగా వైద్యులను సంప్రదించి వారి సూచనల మేరకే మాత్రలు వేసుకోవాలని చెబుతున్నారు. లేదంటే అధిక డోస్ మాత్రల కారణంగా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని అంటున్నారు. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలతో ఏవి పడితే ఆ మందులు వేసుకోకూడదని హెచ్చరిస్తున్నారు.

# ఆ బస్సుల్లో 30 శాతం ఛార్జీల తగ్గింపు..!

హైదరాబాద్ : ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు గుడ్‌న్యూస్. బస్సు టికెట్ ధరలు 30 శాతం తగ్గనున్నాయి. అయితే ఈ ఛార్జీల తగ్గింపు అన్ని బస్సుల్లో కాదు. కేవలం ఏసీ బస్సుల్లో మాత్రమే. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో బస్సుల్లో ఛార్జీల ధరలు తగ్గించాలని ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. మార్చి 1 నుంచి మే నెలాఖరు వరకు ఈ తగ్గింపు వర్తించనుంది.తెలంగాణలో ఎండల తీవ్రత పెరుగుతోంది. గత ఐదు రోజులుగా భానుడి భగభగలు ఎక్కువయ్యాయి. చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుకుంటున్నాయి. హైదరాబాద్ నగరంలో ఎండల తీవ్రత పెరుగుతుండగా.. ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీ నగర ప్రయాణికులకు గుడ్‌న్యూస్ చెప్పింది. మార్చి నుంచి ఎండలు మరింత తీవ్రం కానున్న నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యం ఎలక్ట్రిక్ ఏసీ బస్సు ఛార్జీల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.మార్చి ఒకటో తేదీ నుంచి ఎండాకాలం పూర్తయ్యే వరకు అంటే మే నెలాఖరు వరకు హైదరాబాద్ సిటీ ఏసీ సర్వీసుల్లో టికెట్ ఛార్జీలు 30 శాతం తగ్గించనున్నట్లు తెలిసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో మాత్రమే ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. మెట్రో ఎక్స్‌ప్రెస్ ఛార్జీలకు సమానంగా ఏసీ బస్సుల్లోనూ ఛార్జీలు ఉండనున్నాయి. ఎయిర్‌పోర్ట్‌కు తిరిగే పుష్పక్ ఏసీ బస్సులు మినహా మిగతా అన్ని ఏసీ బస్సుల్లో ఈ టికెట్ తగ్గింపును అమలు చేయనున్నట్లు ఆర్టీసీ ఉన్నతాధికారులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో 50 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు తిరుగుతుండగా... వీటిలోనే ఛార్జీల తగ్గింపును ఆర్టీసీ అధికారులు అమలుచేయనున్నారు.కాగా, ప్రస్తుతం హైదరాబాద్ నగరంలోని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. ప్రభుత్వం మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో చాలా మంది జీరో టికెట్ తీసుకొని ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు. ఫలితంగా హైదరాబాద్ నగరంలోని ఆర్టీసీ బస్సుల్లో టికెట్ తీసుకొని ప్రయాణించే వారు ఇబ్బందులు పడుతున్నారు. కాలు పెట్టేందుకు కూడా జాగా ఉండటం లేదు. ఏసీ బస్సుల్లో టికెట్ ధరలు ఎక్కువగా ఉంటుండటంతో వాటిని ఆశ్రయించలేకపోతున్నారు. తాజాగా ఆర్టీసీ అధికారులు తీసుకున్న నిర్ణయంతో ఆ ప్రయాణికలుక ఊరట లభించనుంది. మెట్రో ఎక్స్‌ప్రెస్ టికెట్ ధరతోనే ఏసీ బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇక సాధారణ ప్రయాణికుల కోసం ఆర్టీసీ కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులను సైతం కొనుగోలు చేస్తోంది. ఇప్పటికే పలు మార్గాల్లో ఆర్టీసీ కొత్త ఎలక్ట్రిక్ బస్సులు నడుపుతుండగా.. మరికొన్నింటిని కూడా రోడ్లపైకి ఎక్కించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అవి అందుబాటులోకి వస్తే బస్సుల్లో రద్దీ తగ్గుతుంది.

## విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసు..

### మోహన్‌బాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ..



అమరావతి :సినీ నటుడు మంచు మోహన్ బాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. విద్యార్థి సంఘం నేతల కిడ్నాప్ కేసులో అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ మోహన్ బాబు దాఖలు చేసిన అనుబంధ పిటిషన్ హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఫోన్ కాల్స్, మెసేజులు విశ్లేషించి ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి నివేదిక రావాల్సి ఉందని.. ఈ సమయంలో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. అనంతరం అనుబంధ పిటిషన్ కొట్టివేస్తున్నట్లు తెలిపింది. క్వాష్ పిటిషన్ మీద విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది.సినీ నటుడు మోహన్ బాబుకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. విద్యార్థి నాయకుల కిడ్నాప్ వ్యవహారంలో మోహన్ బాబు ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ కేసులో అరెస్ట్ నుంచి తనకు రక్షణ కల్పించాలంటూ మోహన్ బాబు ఏపీ హైకోర్టులో అనుబంధ పిటిషన్ దాఖలు చేశారు. ఎఫ్ఐఆర్ ఆధారంగా తర్వాతి చర్యలు నిలిపివేసేలా పోలీసులను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని మోహన్ బాబు అనుబంధ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్ విచారించిన హైకోర్టు.. మోహన్ బాబుకు అరెస్టు నుంచి రక్షణ కల్పించేందుకు నిరాకరించింది. మెసేజులు, ఫోన్ కాల్స్ విశ్లేషించి ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు ఇవ్వాల్సి ఉందని.. ఇలాంటి పరిస్థితులలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమంటూ అనుబంధ పిటిషన్ కొట్టివేసింది. క్వాష్ పిటిషన్ మీదన విచారణను వచ్చే నెల మూడో తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్సిటీలో(ఎంబీయూ) అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ కొన్ని విద్యార్థి సంఘాలు.. కలెక్టరేట్ వద్ద ధర్నాకు పిలుపునిచ్చాయి. అయితే ఈ ధర్నాకు బయల్దేరిన విద్యార్థి సంఘం నేతలు కిడ్నాప్‌కు గురయ్యారు. దీనిపై మిగతా విద్యార్థి సంఘం నాయకులు తిరుచానూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు.. నారావారిపల్లి సమీపంలో ఉన్న భీమవరం వద్ద కిడ్నాపర్ల వాహనం అడ్డుకున్నాయి. వారి నుంచి విద్యార్థి సంఘం నేతలను విడిపించారు. కిడ్నాపర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వీరంతా మోహన్ బాబు కాలేజీ బౌన్సర్లుగా గుర్తించారు. విద్యార్థి సంఘాల నాయకుల ఫిర్యాదుతో మోహన్ బాబు మీద పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ నేపథ్యంలో ఈ కేసులో తనకు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని మోహన్ బాబు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ మీద విచారణ జరిపిన హైకోర్టు.. ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని పిటిషన్ కొట్టివేసింది. మరోవైపు కిడ్నాప్ ఘటనతో పిటిషనర్‌కు సంబంధం లేదని మోహన్ బాబు తరపు న్యాయవాదులు చెప్తున్నారు.ఘటన జరిగిన సమయంలో ఆయన అక్కడ లేరని.. ఆ తర్వాతే హైదరాబాద్ నుంచి తిరుపతికి వచ్చారంటున్నారు. ఇందుకోసం బోర్డింగ్ పాస్ వివరాలను కోర్టు ముందు ఉంచారు. మోహన్ బాబు యూనివర్సిటీ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కొంతమంది కుట్రలు పన్నుతున్నారని.. కిడ్నాప్ వ్యవహారం వెనుక ఎవరున్నారనేదీ తెలుసుకుంటామని కోర్టుకు ఇంతకుముందే తెలియజేశారు.

## మదనపల్లె బాలిక కేసు: చిన్నారిపై అఘాయిత్యం..

అమరావతి :అన్నమయ్య జిల్లా మదనపల్లె బాలిక హత్య కేసులో డీఐజీ కోయ ప్రవీణ్ కీలక వివరాలు వెల్లడించారు. బాలిక మృతదేహానికి పోస్టుమార్టం పూర్తైంది. అనంతరం విలేకర్లతో మాట్లాడిన కోయ ప్రవీణ్.. బాలికపై అత్యాచారం జరిగినట్లు పోస్టుమార్టం ప్రాథమిక నివేదికలో తేలిందన్నారు. నీటిలో ముంచడం వల్లనే చనిపోయినట్లు తెలిసిందని వివరించారు. నిందితుడు పరారీలో ఉన్నాడని.. వీలైనంత త్వరగా పట్టుకుంటామన్నారు. కోర్టు ద్వారా కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.అన్నమయ్య జిల్లా మదనపల్లె ఏడేళ్ల బాలిక హత్య కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బాలికపై అత్యాచారం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. ఆగంతకుడు బాలికను అతిదారుణంగా లైంగికంగా వేధించి.. వాటర్ డ్రమ్ములో ముంచి హత్య చేసినట్లు డీఐజీ కోయ ప్రవీణ్ వెల్లడించారు. అత్యాచారం చేసి, నీళ్ల డ్రమ్ములో ముంచి హత్య చేసినట్లు పోస్టుమార్టం ప్రాథమిక నివేదికలో వెల్లడైనట్లు తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నాడని.. అతని కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా నిందితుణ్ని అదుపులోకి తీసుకుని.. కోర్టు ద్వారా కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిందితుడి మీద గతంలోనూ కేసు ఉన్నట్లు, లోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్నట్లు డీఐజీ తెలిపారు. పోక్సో చట్టం కింద కూడా కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.మరోవైపు మదనపల్లె బాలిక కేసుపై సీఎం చంద్రబాబు కూడా స్పందించిన సంగతి తెలిసిందే. బాలిక తల్లిదండ్రులతో ఫోన్‌లో మాట్లాడిన చంద్రబాబు.. వారికి ధైర్యం చెప్పారు. కారకులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. హోం మంత్రి వంగలపూడి అనిత కూడా చిన్నారి తల్లిదండ్రులను ఫోన్‌లో పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని.. కారణమైన వారికి కఠిన శిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు. న్యాయం చేస్తామని బాలిక కుటుంబానికి తెలిపారు.మరోవైపు ఈ ఘటనపై మంత్రి సంధ్యారాణి కూడా స్పందించారు. ఇది సాధారణ నేరం కాదన్న మంత్రి సంధ్యారాణి.. చిన్నారిపై జరిగిన దాడి, సమాజ గౌరవంపై జరిగిన దాడి అని అన్నారు దోషులు ఎవరైనా, ఎంతటి వారైనా కఠిన శిక్ష అనుభవించక తప్పదని.. మహిళలు, బాలికల భద్రతపై రాజీ పడబోమని అన్నారు.

## పేరు చివర రెడ్డి ఉన్నవాళ్లంతా రెడ్లు కాదు.. చిరంజీవి కాపు కాదు: తులసి రెడ్డి



అమరావతి :ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తులసిరెడ్డి ఏపీలో కుల రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కులం గురించి చేసిన వ్యాఖ్యలు హాట్‌టాపిక్ అయ్యాయి. పవన్ కళ్యాణ్‌ది కాపు కులం కాదంటూ బాంబ్ పేల్చారు తులసిరెడ్డి. రెడ్డి సామాజికవర్గంలో కూడా కాపులు ఉన్నారంటూ ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. తులసిరెడ్డి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.ఆంధ్రప్రదేశ్‌లో కులాల అంశంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తులసిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కులం గురించి ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. అసలు పవన్ కళ్యాణ్ , చిరంజీవి కాపు కాదంటూ బాంబ్ పేల్చారు. ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తులసిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కాపులు చిరంజీవి, పవన్ కళ్యాణ్, వంగవీటి రంగాను ఓన్ చేసుకుంటారని.. అలాంటప్పుడు సినిమా యాక్టర్‌గా ఉన్న చిరంజీవి.. మెజార్టీ కాపు నేతలు ఉండే పాలకొల్లు నియోజకవర్గంలో.. ఓ డాక్టర్ చేతిలో ఓడిపోయారని 2009 ఎన్నికల గురించి ప్రస్తావించారు. అలాగే పవన్ కళ్యాణ్ కూడా మెజార్టీ కాపులు ఉండే రెండు నియోజకవర్గాల్లో పోటీచేసి ఓడిపోయారని 2019 ఎన్నికల ఫలితాలను గుర్తు చేశారు.'ఏపీ రాజకీయాల్లో రెడ్డి, కమ్మలు ముఖ్యమంత్రులు అయ్యారు.. కాపులు ముఖ్యమంత్రి కాలేదనే ఫీలింగ్ ఉంది. కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రులుగా పనిచేసిన నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డిలు కాపు సామాజిక వర్గానికి చెందినవారు.. వారికి రెడ్డి అనేది టైటిల్. నా పేరు తులసి రెడ్డి .. నా సర్టిఫికెట్‌లో కులం కాపు ఉంటుంది.. నా నేషనాలిటీ ఇండియన్, రిలీజియన్ హిందువు అని ఉంటుంది. రెడ్డి అనేది నా పేరులో మాత్రమే ఉంది.. రెడ్డి అనే పేరు మాలాంటి కాపులు కూడా పెట్టుకుంటారు. అలా చూస్తే మెజార్టీ ముఖ్యమంత్రులు కాపులు ఉన్నట్లే కదా. మదనపల్లె ప్రాంతంలో కమ్మవాళ్లు రెడ్డి అని పేరులో పెట్టుకుంటారు. ఇడుపులపాయలో బలిజలు రెడ్డి అని పెట్టుకుంటారు. రఘువీరా రెడ్డి యాదవ.. బీసీలు కూడా పెట్టుకుంటారు. రావు పేరుతో ఉన్నవారిలో ఎన్టీఆర్, వెంగళరావు, పీవీ నరసింహారావు ఉన్నారు.. వీరిలో వెంగళరావు వెలమ, ఎన్టీ రామారావు కమ్మ, పీవీ నరసింహారావు బ్రాహ్మణ' అంటూ తులసి రెడ్డి చెప్పుకొచ్చారు.'చిరంజీవి, పవన్ కళ్యాణ్ కాపులు కాదు.. తెలగ సామాజిక వర్గానికి చెందినవారు. ఓసీ కింద బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ, కాపు, తెలగ, వెలమ, బలిజ, ముస్లింలు వస్తారు. కాపు వేరు.. తెలగ వేరు, బలిజ వేరు. చిరంజీవి, పవన్ కళ్యాణ్ కాపు కాదు తెలగ అని ఒక వారం ప్రజల్లోకి తీసుకెళితే పరిస్థితి మొత్తం మారిపోతుంది. పవన్ కళ్యాణ్‌ను హీరోగా అభిమానించడం కంటే కులం కారణంగానే అభిమానిస్తున్నారు. నాయకుడిలో దమ్ముండాలి.. కులం, మతం అనేది ముఖ్యం కాదు. తమిళనాడులో కూడా చాలామంది తమిళలు కాదు.. కానీ రాజకీయాల్లో రాణించారు. ఉదాహరణకు ఎంజీఆర్, జయలలిత, స్టాలిన్, కరుణానిధి తమిళులు కాదు. ఇలా చూస్తే ఏపీ రాజకీయాల్లో'వంగవీటి మోహన రంగా సతీమణి రత్నకుమారి కమ్మ సామాజిక వర్గం. అలాగే ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో 1987 జిల్లా పరిషత్ ఎన్నికలు డైరెక్ట్‌గా ఉండేవి. హైదరాబాద్ పక్కన పెడితే.. 22 జిల్లా పరిషత్ ఎన్నికలు జరిగాయి. టీడీపీ 19 జిల్లా పరిషత్‌లలో గెలిచింది.. కాంగ్రెస్ పార్టీ మూడు జిల్లా పరిషత్‌లను గెలిచింది. కాంగ్రెస్ గెలిచిన ఆ మూడు కృష్ణ, గుంటూరు, కర్నూలు.. కృష్ణ, గుంటూరు కమ్మ సామాజిక వర్గం ఎక్కువగా ఉంటుంది.. కానీ కాంగ్రెస్ పార్టీ గెలిచింది. కర్నూలు మినహా రాయలసీమలోని మిగిలిన జిల్లాల్లో రెడ్డి సామాజిక వర్గం ఎక్కువగా ఉండేచోట టీడీపీ గెలిచింది. ఇక్కడ కులం కాదు.. ఏ పార్టీ అయినా, ఏ నాయకుడైనా అందరి వాడిగా ఉండాలి' అన్నారు తులసిరెడ్డి.

## ఏపీలో రైలు ప్రయాణికులు పండగే.. రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇకపై అక్కడా ఆగుతాయి



అమరావతి : ఈ నెల10 తేదీన ఢిల్లీలో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి కుప్పం రైల్వే స్టేషన్‌లో కొత్తగా రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ సౌకర్యం కల్పించారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి స్టాపేజ్ ఇవ్వాలని అడిగారు. ఈ మేరకు వాస్కోడగామ-వేలాంకణ్ణి ఎక్స్‌ప్రెస్ రైలు, దాదర్ సెంట్రల్ - పాండిచ్చేరి ఎక్స్‌ప్రెస్ రైలుకు హాల్ట్ ఇచ్చారు. ఈ మేరకు రైల్వేమంత్రి చంద్రబాబుకు లేఖ కూడా రాశారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గానికి రైల్వేశాఖ తీపికబురు చెప్పింది. కుప్పంలో రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపేజ్‌లు ఇచ్చారు.. ఈ మేరకు చంద్రబాబుకు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కుప్పం మీదుగా వెళ్లే రెండు ఎక్స్‌ప్రెస్‌లకు హాల్ట్ ఇస్తూ రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. దాదర్ సెంట్రల్-పాండిచ్చేరి, వాస్కోడగామ-వేలాంకణ్ణి ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇకపై కుప్పం రైల్వేస్టేషన్‌లో ఆగనున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ లేఖ రాశారు. చంద్రబాబు ఈ నెల 10న ఢిల్లీలో రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లను కుప్పంలో ఆపాలని రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. కుప్పం మీదుగా నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని ప్రజలు కోరుతున్నారని లేఖలో ప్రస్తావించారు. వెంటనే రైల్వే అధికారులతో మాట్లాడిన అశ్వినీ వైష్ణవ్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. సీఎం చంద్రబాబు రైల్వే మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.మరోవైపు రైల్వేశాఖ వేసవి సీజన్, హోలీ పండుగల రద్దీని గమనించి ప్రస్తుతం నడుస్తున్న పలు ప్రత్యేక రైళ్లను మరికొంతకాలం పొడిగించారు. విశాఖపట్నం--చర్లపల్లి (08579/08580) వీక్లీ స్పెషల్ రైలు మార్చి 27 వరకు పొడిగించారు. ఈ రైలు ప్రతి శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి.. శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. విశాఖపట్నం--ఎస్ఎంవీ బెంగళూరు (08581/08582) వీక్లీ స్పెషల్ రైలు మార్చి 29 వరకు పొడిగించారు. విశాఖపట్నం-తిరుపతి (08547/08548) వీక్లీ స్పెషల్ మార్చి 25 వరకు పొడిగించారు.సంత్రగచ్చి--యల్లహంక (02863/02864) స్పెషల్ రైలును కూడా మార్చి 26 వరకు పొడిగించారు.భువనేశ్వర్-యశ్వంత్‌పూర్ (02811/02812) ఏసీ స్పెషల్ రైలు మార్చి 28 వరకు పొడిగించారు. సంబల్‌పూర్-ఈరోడ్ (08311/08312) వీక్లీ స్పెషల్ రైలు మార్చి 25 వరకు పొడిగించారు. విశాఖపట్నం-తిరుపతి (08583/08584) స్పెషల్ రైలు మార్చి 30 వరకు పొడిగించారు. విశాఖపట్నం-షాలిమర్ (08508/08507) స్పెషల్ రైలు మార్చి 17 వరకు పొడిగించారు. తిరువనంతపురం నార్త్-సంత్రగచ్చి (06081/06082) వీక్లీ స్పెషల్ రైళ్లు ఫిబ్రవరి 20, 23 తేదీల వరకు అందుబాటులో ఉంటాయి. రైలు ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని రైల్వే అధికారులు సూచిస్తున్నారు.

## ఏపీలో క్రికెట్ ఆడే యువతకు అద్భుత అవకాశం.. కోచ్‌లతో ఉచిత శిక్షణ, వసతి సౌకర్యాలు

అమరావతి :ఏపీ క్రికెట్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఏసీఏ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడా ప్రతిభ అన్వేషణకు సిద్ధమైంది. రూరల్ టాలెంట్ సెర్చ్ ప్రోగ్రాంలో భాగంగా యువతకు కోచ్‌లతో ఉచిత శిక్షణ, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. 88 నియోజకవర్గాల్లో క్రికెట్ ఆటగాళ్ల ఎంపికకు కసరత్తు ఉంటుంది. ఈ మేరకు ఏప్రిల్ 5 నుంచి నుంచి అధికారికాం ప్రారంభించే అవకాశం ఉంది అంటున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో క్రికెట్ ఆడే యూత్‌కు అద్భుతమైన ఛాన్స్.. క్రికెట్ బాగా ఆడేవాళ్ల కోసం ఏపీ క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. విలేజ్ టు విరాట్ పేరుతో రూరల్ టాలెంట్ సెర్చ్ ప్రోగ్రాంకు సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా మారుమ్మూలల పల్లెల వరకు క్రికెట్‌లో రాణిస్తున్న యువతీ, యువకుల్ని గుర్తించి వారికి ట్రైనింగ్ ఇస్తారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 88 నియోజకవర్గాల్లో ఈ టాలెంట్ సెర్చ్ నిర్వహించనున్నారు. ఏసీఏ టీమ్‌లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఈ కార్యక్రమంపై కసరత్తు చేస్తున్నాయి. రూరల్ టాలెంట్ సెర్చ్ ప్రోగ్రాంను ఏప్రిల్ 5న అధికారికంగా ప్రారంభించాలని ఏసీఏ భావిస్తోంది.ఈ రూరల్ టాలెంట్ సెర్చ్ ప్రోగ్రాంలో యువతీ యువకులు ఎవరైనా అర్హులే.. కాకపోతే 19 ఏళ్ల వయసులోపు వారికి తొలి ప్రాధాన్యం ఉంటుంది. ఆ తర్వాత వయసుల వారిని ప్రతిభను బట్టి ఎంపిక చేస్తారు. ఒక్కో నియోజకవర్గం నుంచి 20 నుంచి 50 మంది వరకు ఎంపిక చేయాలని భావిస్తున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల వారిని ప్రోత్సహించనున్నారు. క్రికెట్‌ను తమ కెరీర్‌గా ఎంచుకునేవారికి కూడా ప్రోత్సాహం అందిస్తారు.. అవసరమైతే తల్లిదండ్రులతో మాట్లాడి అవగాహన కల్పించేలా ప్లాన్ చేశారు. ఏసీఏ సెలక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లి మూడు జోన్లలో నియోజకవర్గానికి రెండు నుంచి మూడుచోట్లు ఎంపికలు చేపడతారు.ఈ ఎంపికలకు సంబంధించి ముందే సమాచారం అందిస్తారు.. ప్రచారం కూడా చేస్తారు. బ్యాట్స్‌మెన్, స్పిన్ బౌలర్స్, ఫాస్ట్ బౌలర్స్, ఆల్‌రౌండర్, వికెట్ కీపర్స్‌ను ఎంపిక చేస్తారు. ఏసీఏ ఎంపిక చేసిన వారిని టాలెంట్ ఆధారంగా అకాడమీలు, ఫెసిలిటేటింగ్ సెంటర్లలో శిక్షణ అందిస్తారు. అంతేకాదు వీరికి అవసరాన్ని బట్టి ఉచిత వసతి, రవాణా భత్యం కూడా ఉంటుంది. వీరిని జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి టోర్నమెంట్లు కూడా ఆడిస్తారు. ఒకవేళ ప్రతిభ, నైపుణ్యం ఉన్న క్రికెటర్లు ఎక్కువ మంది ఉంటే.. ఉచితంగా క్రీడా పరికరాలు అందించి.. అక్కడే ఓ కోచ్‌ను నియమించి, ప్రాక్టీస్ సెంటర్లు ఏర్పాటు చేస్తారు. ఏపీలో క్రికెటర్లుగా రాణించాలనుకునేవారికి ఏసీ అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తోంది.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# మదనపల్లె బాలిక హత్య కేసు నిందితుడు ఆత్మహత్య, చెరువులో మృతదేహం



అమరావతి : అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఏడేళ్ల బాలికను హత్య చేసిన నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి మృతదేహాన్ని కురబాలకోట మండలం కనసానివారిపల్లి చెరువులో గుర్తించారు. ముదివేడు పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. కులవర్ధన్ ఆత్మహత్య చేసుకుని చనిపోయినట్లు అనుమానిస్తున్నారు పోలీసులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కులవర్ధన్ నిన్నటి నుంచి పరారీలో ఉన్నాడు.. చివరికి శవమై తేలాడు.ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన అన్నమయ్య జిల్లా మదనపల్లెలో చిన్నారిని దారుణంగా హత్య చేసిన కేసులో నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడు. కురబల కోట మండలం కనసానివారిపల్లి దగ్గర చెరువులో నిందితుడి మృతదేహాన్ని గుర్తించారు. వెంటనే ముదివేడు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడు కులవర్ధన్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అతడి మృతదేహాన్ని పోలీసులు పోస్ట్‌మార్టమ్ కోసం ఆస్పత్రికి తరలించారు.అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఏడేళ్ల బాలిక కనిపించకుండా పోయింది. పోలీసులు పాప కోసం మూడు రోజులుగా గాలిస్తుండగా.. పొరుగింట్లోనే చిన్నారి మృతదేహం లభించడం కలకలం రేపింది. బాలికను దారుణంగా చంపి డ్రమ్ములో దాచాడు పొరుగింటి యువకుడు. బాలికకు మాయమాటలు చెప్పి, చాక్లెట్ ఆశజూపి ఇంట్లోకి తీసుకెళ్లి ఈ దారుణానికి ఒడిగట్టాడు. మదనపల్లి పట్టణ శివార్లలోని నీరుగట్టువారిపల్లిలోని కాట్లాటపల్లి రోడ్డులో నివసిస్తున్న దంపతుల ఏడేళ్ల కుమార్తె సోమవారం సాయంత్రం నుంచి కనిపించకుండాపోయింది. చుట్టుపక్కల గాలించినా ఫలితం లేకపోవడంతో తల్లిదండ్రులు అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.పోలీసులు బాలిక కనిపించకుండా పోయిన ప్రాంతంలో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. ఈ క్రమంలో ఇంటి పక్కనే నివసించే కులవర్ధన్ అనే యువకుడు బాలికను తీసుకెళ్లినట్లుగా గుర్తించారు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. బాలికను గొంతు నులుమి హత్య చేసి.. మృతదేహాన్ని డ్రమ్‌లో కుక్కాడు. బాలికపై లైంగిక దాడికి పాల్పడి ఈ దారుణానికి ఒడిగట్టినట్టు అనుమానిస్తున్నారు. నిందితుడు గతంలోనూ ఇద్దరు మహిళలతో అసభ్యంగా ప్రవర్తించాడని స్థానికులు అంటున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న తమ కూతురు విగత జీవిగా కనిపించడంతో తల్లిదండ్రుల కన్నీరుమున్నీరయ్యారు.కులవర్ధన్ తల్లితో కలిసి ఆ ఇంట్లో నివాసం ఉంటున్నాడు.. ఆమె ఓ స్కూల్‌లో ఆయాగా పనిచేస్తున్నారు. కులవర్ధన్ ఖాళీగా ఉంటూ జులాయిగా తిరుగుతున్నాడు. అతడికి గంజాయి, మద్యం అలవాట్లు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అతడు ఒకరిపై కొడవలి తీసుకుని దాడి చేయగా.. కేసు కూడా నమోదైంది. మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసులు నమోదు చేశారు. కులవర్ధన్ బాధిత మహిళల్ని బెదిరించడంతో వారు కేసులు వెనక్కు తీసుకున్నట్లు తెలుస్తోంది. గతంలో పలు సందర్భాల్లో అతడిని పోలీసులు హెచ్చరించారు. కులవర్ధన్ ఇంటి దగ్గర స్థానికులు ఆందోళనకు దిగారు.. అతడ్ని తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు.. అయితే పోలీసులు వారికి సర్దిచెప్పి పంపించారు. .ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్ అయ్యారు.. వెంటనే నిందితుడ్ని పట్టుకోవాలని పోలీసులకు ఆదేశించారు. అలాగే బాలిక తండ్రితో హోంమంత్రి వంగలపూడి అనిత ఫోన్‌లో మాట్లాడారు. అలాగే రాయలసీమ డీఐజీ కోయ ప్రవీణ్ మదనపల్లెకి స్వయంగా వెళ్లారు.. అక్కడ పరిస్థితిని పర్యవేక్షించారు. అయితే ఈ ఘటన తర్వాత కులవర్ధన్ పరారయ్యాడు.. అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.. ఈ క్రమంలో అతడి మృతదేహాన్ని చెరువులో గుర్తించారు.

# ఏపీలో ఇల్లు కట్టుకుంటున్నారా.. ఉచితంగా ఒక్కొక్కరికి రూ.2.50లక్షలు, తిరిగి కట్టక్కర్లేదు



అమరావతి :ఏపీలో కేంద్ర పథకమైన ప్రధానమంత్రి ఆవాస్ యోజనను అమలు చేస్తున్నారు. అయితే రాష్ట్రంలో పీఎంఏవై కింద అందించే సాయాన్ని పెంచిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గతంలో రూ.1.80 లక్షలు ఉంటే.. ఇప్పుడు 2.50 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పట్టణ ప్రాంతాల్లో సొంత స్థలంలో ఇల్లు కట్టుకోవాలను కునేవారు ఈ పథకాన్ని ఉపయోగించుకోవచ్చు.ఆంధ్రప్రదేశ్‌లో పీఎంఏవై-2.0 (ప్రధానమంత్రి ఆవాస్ యోజన)కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో పీఎంఏవై కింద ఇళ్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు సాయాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గతంలో అందించిన సాయం రూ. 1.80 లక్షలు కాగా.. దానిని రూ. 2.50 లక్షలకు పెంచింది. ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో లక్షలాదిమంది లబ్ధిదారులకు మేలు జరుగుతుంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద.. పట్టణ ప్రాంతాల్లో సొంత స్థలం ఉండి, ఇల్లు నిర్మించుకోలేని పేదలకు అవకాశం కల్పిస్తోంది.గతంలో ఈ పీఎంఏవై కింద ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి యూనిట్ విలువ రూ. 1.80 లక్షలు ఇచ్చేవారు. వీటిలో కేంద్రం నుంచి రూ. 1.50 లక్షలు వస్తే.. రాష్ట్రం వాటాగా రూ. 30వేల చొప్పున సాయం అందించేవారు. ఇప్పుడు దానిని రూ.2.50 లక్షలకు పెంచారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాల్లో అర్హులైన వారు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ మేరకు పట్టణాల్లో పేదల వివరాలు సేకరిస్తున్నారు. పట్టణాల్లో సొంతంగా స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని వారికి ఇది మంచి అవకాశం. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయం అందిస్తున్నాయి. ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయగా.. ప్రస్తుతం పరిశీలన జరుగుతోంది.. త్వరలోనే ఈ పథకానికి అర్హుల జాబితాను విడుదల చేయనున్నారు. వీరికి రూ.1.59 లక్షలు ఇస్తారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో పేదల ఇళ్ల స్థలాలకు సంబంధించి శాసనమండలిలో మంత్రి కీలక ప్రకటన చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటూ మొత్తం 22లక్షల 88వేల 358మంది పేదలకు స్థలాలు మంజూరు చేసినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. అంటే 2024 జూన్ నుంచి 2026 జనవరి వరకు మొత్తం 4,01,876 మంది నుంచి ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నారని మంత్రి తెలిపారు. వీటిలో 1,03,494 ఆమోదించగా.. 1,01,928 దరఖాస్తులు తిరస్కరించారు అన్నారు. ప్రస్తుతం మిగిలిన 1,56,454 దరఖాస్తులు పరిశీనలో ఉన్నాయన్నారు.

# ఏపీలో మూడు జిల్లాలకు దశ తిరిగింది.. కొత్త పోర్టు ట్రయల్ రన్‌కు రెడీ



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పోర్టుల పనులపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఉత్తరాంధ్రకు కీలకమైన మూలపేట పోర్టు పనులు ఏకంగా 75శాతం పనులు పూర్తి చేశారు. ఏప్రిల్ నెలలో ట్రయల్ నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. మిగిలిన 25శాతం పనుల్ని కూడా ఈ ఏడాది నవంబర్ నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. ఈ పోర్టుకు అనుబంధంగా ఇండస్ట్రియల్ క్లస్టర్ కూడా ఏర్పాటు కాబోతోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త పోర్టులకు సంబంధించిన పనుల్ని వేగవంతం చేసింది. మచిలీపట్నంతో పాటుగా మూలపేట పోర్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా నెలకు ఒకసారి పోర్టుకు సంబంధించిన పనులపై సమీక్ష చేస్తున్నారు. పోర్టుకు సంబంధించిన పనులు 75శాతం వరకు పూర్తి చేశారు.. వీటిలో ముఖ్యమైన జనరల్ కార్గో బెర్తులతో పాటుగా నార్త్, సౌత్ వాటర్స్ పనులు కూడా పూర్తయ్యాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ట్రయల్ రన్ నిర్వహించబోతున్నారు. అలాగే పోర్టుకు సంబంధించిన మిగిలిన 25శాతం పనులు కూడా ఈ ఏడాది నవంబర్ నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని చెబుతున్నారు.మూలపేట పోర్టును తొలిదశలో రూ.4,361 కోట్లతో 1500 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. ఈ నిధుల్లో పోర్టుకు సంబంధించిన ఇంటర్నల్ పనుల కోసం కేటాయించిన రూ.2,981 కోట్లలో.. రూ.1,887 కోట్లు ఖర్చు చేశారు. భూసేకరణ, నిర్వాసిత కాలనీకి మిగిలిన నిధుల్ని ఖర్చు చేశారు. పోర్టు పనుల్లో ఏకంగా 32 లక్షల టన్నుల రాయిని బ్రేక్ వాటర్స్ పనుల కోసం ఉపయోగించారు. అలల్ని కూడా తట్టుకునేలా ఈ నిర్మాణం చేశారు. సౌత్ బ్రేక్ వాటర్‌కు 2,450 మీటర్లు.. నార్త్ బ్రేక్ వాటర్ 580 మీటర్ల పొడవున వేవ్‌వాల్ నిర్మాణం పూర్తయ్యింది. పోర్టులో షిప్‌లు ఆగేందుకు వీలుగా 270 మీటర్ల పొడవు, 34 మీటర్ల వెడల్పుతో మూడు జనరల్ బెర్తుల నిర్మాణ పనులు జరుగుతున్నాయి.. వీటిలో రెండు బెర్తుల పనులు పూర్తికిగా.. మరో బెర్త్ పనులు ఈ ఏప్రిల్‌కు పూర్తవుతుందంటున్నారు. అలాగే కోల్ బెర్త్ నిర్మాణ పనులు కూడా 50శాతం పూర్తి చేశారు.మరోవైపు మూలపేట పోర్టుకు రోడ్డు, రైలు కనెక్ట్ చేసే పనులు జరుగుతున్నాయి.. పోర్టుకు సంబంధించిన తాగునీరు, విద్యుత్తు పనులు కూడా చేస్తున్నారు. పోర్టుకు కోల్‌కతా- చెన్నై నేషనల్ హైవే 16కు కనెక్ట్ చేసేందుకు 12.85 కిమీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మూలపేట పోర్టుకు రైల్వే కనెక్టివిటీ కోసం చెన్నై-హౌరా రైల్వే లైన్‌ను.. సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం దగ్గర నుంచి కనెక్ట్ చేస్తున్నారు. మొత్తం 7.8 కిలోమీటర్ల పనులు జరుగుతున్నాయి. పోర్టుకు నీటి సరఫరా కోసం గొట్టా బ్యారేజీ నుంచి పోర్టు వరకు 50 కిలో మీటర్ల పొడువున పైప్‌లైన్ పనులు చేస్తున్నారు. పోర్టుకు విద్యుత్ సరఫరా కోసం టెక్కలి మండలం రావివలస సబ్‌స్టేషన్ నుంచి స్తంభాల ఏర్పాటు చేయనున్నారు.మూలపేట పోర్టుకు అనుసంధానంగా భారీగా పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ప్లాన్ చేసింది. ఈ పోర్టు పూర్తి చేస్తే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలకు ఎంతో ఉపయోగం. లక్షలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయంటున్నారు. ఇప్పుడిప్పుడు పలువురు పారిశ్రామికవేత్తలో పోర్టుకు సమీపంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. ఏపీ ప్రభుత్వం పోర్టుకు అనుబంధంగా 10వేల ఎకరాలను గుర్తించి.. మూలపేటను ఇండస్ట్రియల్ క్లస్టర్‌గా మార్చబోతోంది. అధికారులు వీలైనన్ని ఎక్కువ భూముల్ని గుర్తించే పనిలో ఉన్నారు.

# ఏపీలో కొత్త నిబంధన అమలు.. 21 రోజుల్లో జనన మరణాల నమోదు తప్పనిసరి, వివరాలివే



అమరావతి :ఏపీ ప్రభుత్వం జనన, మరణాల నమోదుకు సంబంధించిన నిబంధనల్ని మార్చేసింది. ఇకపై 21 రోజుల్లోగా జనన, మరణాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సిందే. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 21 రోజుల్లోపు నమోదు చేసుకోకపోతే కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి.. అపరాధ రుసుముతో పాటుగా అధికారుల నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి ఏపీ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ప్రభుత్వం సూచిస్తోంది.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమైన గమనిక.. రాష్ట్రంలో జనన, మరణాల నమోదుకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్త నిబంధనల్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఇకపై 21 రోజుల్లో జనన, మరణాలను నమోదును తప్పనిసరి చేస్తూ వైద్యారోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త నిబంధన ప్రకారం.. పుట్టిన/మరణించిన తేదీ నుంచి 21-30 రోజుల్లోపు నమోదు చేసుకుంటే.. రూ.25 అపరాధ రుసుము చెల్లిస్తే సరిపోతుంది. అదే 30 రోజుల నుంచి ఏడాదిలోపు నమోదు చేయాలనుకుంటే నిబంధనలు వేరేగా ఉన్నాయి. రూ.250 అపరాధ రుసుము చెల్లించి.. జిల్లా రిజిస్ట్రార్ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.బిడ్డ పుట్టిన సమయంలో కొందరు పేర్లు నమోదు చేసుకోరు.. అలాంటి వాళ్లు ఏడాది (12 నెలలోపు)లోపు ఉచితంగా పేరు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంది. ఒకవేళ ఏడాది దాటితే రూ.250 అపరాధ రుసుము చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఒకవేళ ఏడాది దాటిన తర్వాత జనన/మరణాల నమోదు చేయాలంటే.. కచ్చితంగా ఏడాది దాటితే జిల్లా మేజిస్ట్రేట్ లేదా ఆర్డీవో నుంచి ఆదేశాలు కావాల్సిందే. అలాగే ఆలస్యం చేసినందుకు రూ.500 అపరాధ రుసుము చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఏపీ ప్రజలు ప్రభుత్వం జారీ చేసిన ఈ కొత్త నిబంధనల్ని గమనించి.. జనన, మరణాలను మూడు వారాల్లోగా నమోదు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నర్సింగ్ అడ్మిషన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్ల బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలకు కొత్త విద్యా సంవత్సరం (2026-27) నుంచి నీట్-యూజీ పరీక్షను అర్హత పరీక్షగా పరిగణిస్తారు. ఈ అర్హతతోనే కన్వీనర్, మేనేజ్‌మెంట్ కోటాలో సీట్ల భర్తీకి పరిగణలోకి తీసుకావాలని నిర్ణయించారు. అడ్మిషన్లకు సంబంధించి కుటుంబ సంక్షేమశాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అడ్మిషన్ల కోసం అవసరమైన సరవణల కోసం ప్రతిపాదనలు పంపాలని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీని ఆదేశించారు. గత మూడేళ్లుగా ఏపీ ఈఏపీసెట్, ఏపీ ఎన్‌సెట్ ఆధారంగా ప్రవేశాలు నిర్వహించిన సీట్లు మిగిలిపోయాయి. అందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఇటు ఏపీలో పదోతరగతి పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను మార్చి మొదటి వారంలో విడుదల చేయనున్నారు. విద్యార్థులు హాల్‌టికెట్లను వెబ్‌సైట్‌తో పాటుగా లీప్ యాప్, మనమిత్ర వాట్సాప్ ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు వారి వివరాలను సరిచేసుకుని.. ఒకవేళ ఏవైనా తప్పులు ఉంటే సవరణ చేసేందుకు అవకాశం కూడా కల్పిస్తామని అధికారులు తెలిపారు. తప్పులు ఉన్నాయని ఎవరికీ ఆందోళన అవసరం లేదు అన్నారు. మార్కుల జాబితాలు జారీ చేసేంతవరకు తప్పుల్ని సరిచేసుకోవడానికి అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

# రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల.. తెలంగాణలోనూ ఖాళీలు, ఎన్ని స్థానాలంటే..?




అమరావతి :భారత ఎన్నికల సంఘం రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. 10 రాష్ట్రాల్లో మొత్తం 37 రాజ్యసభ స్థానాలకు షెడ్యూల్ విడుదల చేయగా.. తెలంగాణ నుంచి 2 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 26న నోటిఫికేషన్ విడుదల కానుండగా.. మార్చి 16న పోలింగ్ జరగనుంది. అత్యధికంగా మహారాష్ట్ర నుంచి 7 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల జరగనున్నాయి. తెలంగాణలో మరోసారి ఎన్నికల హడావుడి మట్నదలు కానుంది. ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానాలకు భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా మట్నత్తం 37 మంది రాజ్యసభ ఎంపీల పదవీకాలం పూర్తికానుండగా.. ఆయా స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు తాజాగా ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదల చేసింది. తెలంగాణలోనూ రెండు స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. బీఆర్ఎస్ పార్టీ నుంచి కేఆర్ సురేష్ రెడ్డి, కాంగ్రెస్ తరపున అభిషేక్ మను సింఘ్వీ తెలంగాణ నుంచి రాజ్యసభలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరిద్దరి పదవీ కాలం ఏప్రిల్ 9వ తేదీతో ముగియనుంది.దీంతో ఈ స్థానాలతో పాటు దేశవ్షా?ృప్తంగా మరో 35 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ రాజ్యసభ ఎన్నికలకు ఫిబ్రవరి 26న నోటిఫికేషన్ వెలువడనుంది. మార్చి 5వ తేదీ వరకూ అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. మార్చి 6న స్క్రూటినీ, మార్చి 9వ తేదీ వరకూ నామినేషన్ల విత్ డ్రాకు అవకాశం కల్పించారు. మార్చి 16న ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకూ పార్లమెంట్‌లో పోలింగ్ జరగనుండగా.. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. మార్చి 20వ తేదీ నాటికి దేశవ్యాప్తంగా రాజ్యసభ్య ఎన్నికలు ముగియను న్నాయి. కాగా, ఈ ఎన్నికలు రాష్ట్రాల అసెంబ్లీ సభ్యుల ఓట్ల ద్వారా జరుగుతాయి. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఎక్కువగా ఉండటంతో ఖాళీ అయిన రెండు స్థానాలు కాంగ్రెస్ దక్కించుకునే ఛాన్స్ ఉంది. మొత్తంగా 37 స్థానాలకు రాజ్యసభ ఎన్నికలు జరగాల్సి ఉండగా.. వీటిలో అత్యధికంగా మహారాష్ట్రలో 7 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో 6 చొప్పున స్థానాలు, బిహార్‌లో 4, ఒడిశా, అస్సాంలో 3 చొప్పున, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో రెండు చొప్పున స్థానాలు, హర్యానా, హిమాచల్ ప్రదేశ్‌లలో ఒక్కొక్క స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. రాజ్యసభలో పట్టు కోసం ఈ ఎన్నికలు కేంద్రంలోని అధికార ఎన్డీయేకు కీలకం కానున్నాయి.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# Trump takes aim at Ivy League

In a controversial campaign, President Donald Trump has launched an aggressive offensive against America's most prestigious universities, particularly Ivy League institutions, through funding cuts, policy investigations, and harsh rhetoricUS President Donald Trump has targeted top US universities during his second term. He has been waging a war on Ivy League universities for the past few weeks. He has particularly targeted institutions such as Harvard, Yale, Princeton, Columbia, Cornell, Brown, Dartmouth, and the University of Pennsylvania.This move has shocked the American higher education system. Academia now faces a significant challenge fighting against the administration. Trump's attacks also have a political dimension. They are viewed as a conservative strategy to reduce the influence of liberalism in higher education. They could be aimed at eroding the Democratic Party's traditional support base.The affected universities, which include those with funding cuts, are located in areas where the Democrats received strong support. Many of these institutions are now facing funding cuts and grant restrictions, which have significantly impacted their research and educational programmes. Conservatives have often complained about a bias in these institutions. Some view that these are part of the Trump administration's effort to reshape higher education.One speculation is that Trump harbours resentment towards Ivy League schools for not granting him an honorary degree or inviting him to speak at graduation, despite his graduation from the Wharton School. Most recent American presidents have graduated from Ivy League universities, including Trump, who attended the Wharton School of the University of Pennsylvania.In the first few months of 2024, the Trump administration has moved aggressively to strip federal funding from prominent colleges and universities. On March 10, the administration took action against Harvard, Columbia, NYU, and 60 other institutions. It also started investigations into possible violations of the Civil Rights Act due to incidents of antisemitic harassment. More than $10 billion in research grants have been cut.Immigration and Customs Enforce ment has apprehended student activists. International students are not eligible for admission to Harvard, which also risks losing its tax exemption status.Trump has also banned international students from attending Harvard.Harvard risks losing its tax-exempt status. These actions have raised tensions among Ivy League universities. Many universities initially chose to adhere to Trump's policies. They have agreed to enhance on-campus security and also allow oversight in some specific departments. Columbia has been warned that failing to address antisemitic harassment incidents adequately could jeopardise its accreditation. Princeton University and the University of Pennsylvania have also suspended hundreds of millions in research grants. The Department of Education is investigating ten universities for alleged antisemitism and has warned others that similar inquiries may occur. Furthermore, it is examining 52 universities for illegal race-based projects.Trump has introduced new guidelines aimed at limiting international student admissions, including a cap on visas, and he has publicly criticised Harvard, stating, "Harvard needs to behave itself."The confrontation marked a dramatic battle between Harvard, America's oldest and wealthiest University, and the president, Donald Trump. "Everyone knows that Harvard has lost its way," Trump posted in X. "Harvard is a JOKE, teaches Hate and Stupidity, and should no longer receive Federal Funds."Harvard is hard hit both financially and otherwise. They include funding cuts and agreeing to follow new federal oversight rules, including scrutiny of curricula, admissions, and research priorities. Taking legal action, Harvard has initiated court proceedings and received temporary relief when a federal judge suspended the policy that restricted international students from obtaining visas.As to the reason for Trump targeting the Ivy League institutions, the administration has offered various explanations. Some believe that during the 2024 Presidential campaign, Trump pledged to cut funding and accreditation for colleges that propagate "antisemitic propaganda."After he returned to the White House in 2024, Trump launched a campaign targeting Ivy League schools. The White House says this campaign was prompted by concerns that these schools are not doing enough to deal with antisemitism on their campuses.This concern has grown due to the anti-Israel protests at US universities since the Gaza conflict escalated. It is unclear how long the Trump versus Academia confrontation will continue. It all depends on how long the affected institutions can withstand the pressure. Will it fight back or comply with the White House? Even if the targeted universities refuse to change their policies soon, some will start changing on their own. For example, Michigan, Ohio State, and the University of California have already made changes, and more to follow.International students hoping to join these elite institutions now face uncertainty and must consider alternatives in other countries. They contribute vast amounts of dollars mainly to the US economy. Some are considering universities in other countries as alternatives. It is said that it takes years to build an institution but only moments to tear one down. The conflict is escalating, and the affected universities may pursue more legal avenues. If it continues, American universities may lose talent, even as the Trump administration doubles down on its actions.

# Redefining the Capital: Modi Govt drives massive infra push across Delhi


From Dehradun Expressway to Meerut Expressway and Central Vista to Bharat Mandapam — PM Modi executed projects worth approximately 1.50 lakh Crore in the national capital during his 11 years of tenure in the centre since May 26, 2014. Besides spending Rs 53,000 crore on Delhi Metro projects, the central Government says around Rs 68,000 crore has been directly spent on Delhi's development in the last decade. Furthermore, Detailed Project Reports (DPR) have been prepared for new infrastructure worth Rs 24,000 crore in the pipeline. A major portion of the spending, nearly Rs 41,000 crore, has gone into road infrastructure, while Rs 15,000 crore was allocated to railway-related projects. Another Rs 12,000 crore has been invested in airport-related infrastructure and surrounding connectivity. Projects like the Delhi-Merut Expressway, the Pragati Maidan tunnel, Dwarka Expressway, Urban Extension Road, and the Central Vista redevelopment have been some of the most visible changes that citizens can witness across the city.Among the biggest completed projects is the Delhi-Meerut Expressway, which has cut down travel time to Meerut to just 45 minutes. This road has significantly improved the daily commute for residents in NCR towns. It is also part of a larger effort to expand high-speed corridors across India. The Government is also building the Delhi-Mumbai Expressway, aiming to reduce the travel time between the two cities to about 12 hours. The Eastern and Western Peripheral Expressways, which had been stalled for years due to issues between state Governments, were completed during this period. These bypass highways were planned to divert heavy vehicular traffic away from Delhi. With an estimated 50,000 trucks that previously passed through the capital every day now using these routes, traffic congestion and air pollution in the city have seen some relief.In addition to major expressways, the Urban Extension Road-II, built at a cost of over Rs 7,700 crore, has created an alternative route connecting north and west Delhi to the airport and south Delhi. The road is expected to ease pressure on congested internal roads, especially for commuters from Haryana, Punjab, and Jammu and Kashmir who often face bottlenecks entering Delhi. While this road was originally the Delhi Government's responsibility, it was taken over by the National Highways Authority of India, with full support from the Centre. One of the key projects in central Delhi is the redevelopment of Central Vista, a project that has stirred both political and public debate. It includes the new Parliament building, which was completed in under four years. The Kartavya Path, formerly known as Rajpath, has also been redesigned under this project. Earlier plagued by traffic and poor pedestrian access, the area now features better walkways, underground passages, and landscaping. The wider Central Vista plan includes the upcoming Central Secretariat complex, where several Government ministries will be housed under one roof. Another key transport intervention has been the Pragati Maidan Integrated Transit Corridor. Built to address traffic congestion during major events at the Pragati Maidan exhibition grounds, the corridor includes a tunnel that provides signal-free movement between Mandi House and east Delhi. This project has led to a significant reduction i n jams at ITO and on Mathura Road. It also includes parking facilities for thousands of vehicles and several underground U-turns to manage traffic flow.Near the airport, two major convention centres have been established — Bharat Mandapam and Yashobhoomi. Bharat Mandapam, located at Pragati



Maidan, hosted the G20 summit and now serves as a venue for large national and international conferences.Its construction also transformed the surrounding infrastructure, including roads and metro access. Yashobhoomi, built over 221 acres with an investment of around Rs 25,000 crores, is among the largest convention centres in Asia and can host up to 20,000 people at once. It is well-connected by metro and roads such as the Dwarka Expressway and UER-II. Efforts have also been made to boost rail-based regional connectivity. The first phase of the Delhi-Merut Regional Rapid Transit System, or RRTS, branded as Namo Bharat, is now operational between Delhi and a part of Meerut. When complete, the corridor will drastically reduce commute time between the two cities. Similar corridors have been proposed from Delhi to Panipat and Delhi to Alwar. These high-speed transit lines aim to bring surrounding towns into the fold of daily commuting zones, reducing the dependence on road travel and offering an alternative to private vehicles.Several projects have focused on improving the internal infrastructure of the city. The flyover at Dhaula Kuan, for instance, was finally constructed after years of delay caused by land availability issues. The flyover eased movement between west Delhi and the airport. Another area of focus has been urban housing and the regularisation of settlements. Under the PM-UDAY scheme, efforts have been made to provide ownership rights to residents of over 1,700 unauthorised colonies. Around 29,000 houses have been sanctioned under the Pradhan Mantri Awas Yojana (Urban), and 3,000 flats for economically weaker sections were built with a total outlay of around Rs 354 crore.New public infrastructure has also included educational and cultural facilities such as the Veer Savarkar College at Delhi University, the Prime Minister's Museum, the Police Memorial, and the National War Memorial. Oxygen parks and green zones have also been developed in several parts of the city, intended as both environmental measures and public recreation spaces. In public transport, Delhi received support from the Centre for expanding its fleet of electric buses under the FAME scheme. The central Government funded a substantial portion of the cost of these non-polluting buses. Several projects are currently in the pipeline. Detailed Project Reports have been prepared for new infrastructure worth Rs 24,000 crores, spanning over 120 kilometres. Among these are a 7-kilometre tunnel from Shiv Murti to Nelson Mandela Road, an elevated road connecting INA to the airport with possible extensions to Gurugram and Faridabad, and further extensions of UER-II to connect Alipur, Tronica City, and the Delhi-Dehradun route. A feasibility study is also being conducted for a tunnel connecting Sarai Kale Khan to IGI Airport, which could transform airport access for south and east Delhi residents. From new highways and tunnels to convention centres and transit corridors, the national capital has seen rapid transformation — one that is reshaping how the city moves, works, and presents itself to the world.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665







# ఆస్ట్రేలియా పాలిట శాపం.. పాకిస్థాన్ పాలిట వరం!




శ్రీలంక వేదికగా జరుగుతున్న టీ20 ప్రపంచ కప్‌లో వాతావరణం అనూహ్య మలుపులు తిప్పుతోంది. ఓ జట్టుకు శాపంగా మారిన వర్షం.. మరో జట్టుకు అదృష్టాన్ని మోసుకొచ్చేలా కనిపిస్తోంది. గ్రూప్-బీలో పటిష్టమైన జట్టుగా బరిలోకి దిగిన ఆస్ట్రేలియాను వర్షం కోలుకోలేని దెబ్బతీసింది. మంగళవారం జింబాబ్వే, ఐర్లాండ్ మధ్య జరగాల్సిన మ్యాచ్ ఫలితంపై ఆస్ట్రేలియా ఎన్నో ఆశలు పెట్టుకుంది. అయితే వర్షం కారణంగా ఆ మ్యాచ్ ఒక్క బంతి పడకుండానే రద్దు కావడంతో జింబాబ్వేకు ఓ పాయింట్ లభించింది. దీనివల్ల జింబాబ్వే 5 పాయింట్లతో ముందంజ వేయగా.. ఆస్ట్రేలియా గరిష్టంగా సాధించగలిగే పాయింట్లు 4 మాత్రమే కావడంతో మాజీ ఛాంపియన్లు టోర్నీ నుంచినిష్క్రమించాల్సి వచ్చింది. 2009 తర్వాత ఆస్ట్రేలియా ఇంత త్వరగా ఇంటిముఖం పట్టడం ఇదే తొలిసారి.ఆస్ట్రేలియా విషయంలో విలన్‌గా మారిన వర్షం, ఇప్పుడు గ్రూప్-ఏలో ఉన్న పాకిస్థాన్ పాలిట 'హీరో'గా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం పాకిస్థాన్, అమెరికా రెండూ చెరో 4 పాయింట్లతో ఉన్నాయి. అయితే అమెరికా తన గ్రూప్ దశ మ్యాచ్‌లను పూర్తి చేసుకోగా.. పాకిస్థాన్‌కు నేడు నమీబియాతో ఒక మ్యాచ్ మిగిలి ఉంది. ఒకవేళ కొలంబోలో వర్షం కారణంగా ఈ మ్యాచ్ రద్దయితే, పాకిస్థాన్‌కు లభించే 1 పాయింట్ వారిని 5 పాయింట్లకు చేరుస్తుంది. తద్వారా ఎలాంటి కష్టం లేకుండానే అమెరికాను వెనక్కి నెట్టి పాక్ సూపర్-8కు అర్హత సాధిస్తుంది.నేడు కొలంబోలోని ఎస్ఎస్‌సీ (రాజ) స్టేడియంలో వాతావరణం మ్యాచ్ నిర్వహణకు అనుకూలంగా లేదు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం..మధ్యాహ్నం వేళ ఉరుములతో కూడిన భారీ వర్షం పడే అవకాశం 60-70 శాతం వరకు ఉంది. ఒకవేళ వర్షం తగ్గినా, తడి అవుట్‌ఫీల్డ్ కారణంగా మ్యాచ్ ఆలస్యమయ్యే లేదా ఓవర్లు తగ్గించే అవకాశం ఉంది. పూర్తిగా మ్యాచ్ రద్దయితే పాకిస్థాన్ నేరుగా తదుపరి దశకు వెళ్తుంది.పాకిస్థాన్ అభిమానులు వర్షం కోసం ఎదురుచూస్తుంటే, అమెరికా మాత్రం మ్యాచ్ జరగాలని, అందులో నమీబియా సంచలనం సృష్టించాలని కోరుకుంటోంది. ఒకవేళ వర్షం పడకుండా మ్యాచ్ జరిగి, అందులో నమీబియా పాకిస్థాన్‌ను ఓడిస్తే మాత్రం అమెరికా చరిత్ర సృష్టిస్తూ సూపర్-8కు చేరుకుంటుంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఆట కంటే వాతావరణమే జట్ల తలరాతలను నిర్ణయించేలా కనిపిస్తోంది.

# ఆ బలుపే ఆసీస్ పతనానికి కారణమా..?

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ నుంచి మాజీ ఛాంపియన్ ఆస్ట్రేలియా అనూహ్యంగా నిష్క్రమించింది. పేలవ ప్రదర్శనతో లీగ్ దశలోనే ఇంటిబాట పట్టింది. పసికూన జింబాబ్వే చేతిలో చిత్తయిన ఆసీస్.. ఆ తర్వాత శ్రీలంక చేతిలో ఓటమిపాలైంది. ఇక జింబాబ్వే, ఐర్లాండ్ మధ్య పల్లెకెలె మైదానం వేదికగా మంగళవారం జరగాల్సిన మ్యాచ్ వర్షంతో తుడిచిపెట్టుకుపోయింది.దాంతో గ్రూప్-బీ నుంచి శ్రీలంక, జింబాబ్వే సూపర్-8కు అర్హత సాధిస్తే ఆసీస్ టోర్నీ నుంచి నిష్క్రమించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఆస్ట్రేలియా ఇలా లీగ్ దశలోనే నిష్క్రమించడం ఇది మూడోసారి. 2009 టీ20 ప్రపంచకప్‌తో పాటు 2022 టీ20 ప్రపంచకప్‌లోనూ ఆసీస్ లీగ్ దశలోనే వెనుదిరిగింది.ఆసీస్ పేలవ ప్రదర్శనతో టోర్నీ నుంచి నిష్క్రమించడంతో సోషల్ మీడియా వేదికగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్యాట్ కమిన్స్, జోష్ హాజెల్ వుడ్ వంటి స్టార్ పేసర్లు గాయాలతో జట్టుకు దూరమవడంతో ఆ జట్టు బౌలింగ్ విభాగం బలహీనంగా మారిందని, స్పిన్నర్ ఆడం జంపా వైఫల్యం జట్టు పతనాన్ని శాసించిందని కొందరు చెబుతుంటే.. గతంలోలా కొత్త తరం ఆటగాళ్లను క్రికెట్ ఆస్ట్రేలియా సిద్ధం చేసుకోలేకపోయిందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.ఇంకొందరు మాత్రం మిచెల్ మార్ష్ బలుపుతోనే ఆసీస్ పతనం మొదలైందని కామెంట్ చేస్తున్నారు. 2023 వన్డే ప్రపంచకప్ గెలిచాక మిచెల్ మార్ష్ ట్రోఫీపై కాళ్లు పెట్టుకోవడం అప్పట్లో తీవ్ర వివాదాస్పదమైంది. ట్రోఫీపై అతను కాళ్లు పెట్టిన ఫొటో అప్పట్లో నెట్టింట వైరల్‌గా మారింది. ట్రోఫీ విలువ తెలియక ఆసీస్ ఆటగాళ్లు బలుపు చూపిస్తున్నారని భారత నెటిజన్లు అప్పట్లో తీవ్ర విమర్శలు గుప్పించారు. అయితే తమ ఆట ముందు ట్రోఫీ కూడా చిన్నదేనని ఆసీస్ ఆటగాళ్లు అప్పట్లో బదులిచ్చారు. కానీ ఈ బలుపే వారికి శాపంగా మారిందని ప్రస్తుత నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.ఆ ఘటన తర్వాత ఆసీస్.. ఒక్క ఐసీసీ టోర్నీలో కూడా మెరుగైన ప్రదర్శన చేయలేదని గుర్తు చేస్తున్నారు. 2024 టీ20 ప్రపంచకప్‌లోనూ ఆసీస్ సెమీస్ చేరలేదు. 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత సొంతగడ్డపై వెస్టిండీస్ చేతిలో టెస్ట్ మ్యాచ్ ఓడింది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్లో భారత్ చేతిలో ఓటమిపాలైంది.డబ్ల్యూటీసీ 2025 ఫైనల్లో సౌతాఫ్రికా చేతిలో ఓటమిపాలైంది. పాకిస్థాన్, శ్రీలంక, సౌతాఫ్రికా జట్లతో వన్డే సిరీస్‌ల్లో ఓటమిపాలైంది. తాజా టీ20 ప్రపంచకప్ 2026లో జింబాబ్వే చేతిలో ఓటమిపాలవ్వడంతో పాటు లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. ప్రపంచకప్ టైటిల్‌ను మిచెల్ మార్ష్ అవమానించడంతోనే ఆస్ట్రేలియాకు శాపం తగిలిందని నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు.

# చైతూ కోసం రంగంలోకి ఆ ముగ్గురు!



సినిమా మేకింగ్‌లో భారీ మార్పులు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఓటీటీల ప్రభావం పెరగడం, మూవీ బడ్జెట్‌లు కూడా భారీగా పెరగడంతో ప్రొడక్షన్ పరంగా భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. బడ్జెట్ డిమాండ్‌ని బట్టి ఒక్కో సినిమాకు రెండు మూడు ప్రొడక్షన్ కంపనీలు కలిసి సినిమాలు నిర్మిస్తున్నాయి. వాటికి జీ స్టూడియోస్ కూడా తోడవ్వడంతో ఆ ప్రాజెక్ట్‌కు మరింత బలం చేకూరుతోంది. ఇప్పుడు ఇదే తరహాలో హీరో నాగచైతన్య కోసం రంగంలోకి ముగ్గురు దిగేస్తున్నారు.టైర్ టు హీరోల్లో ఆ మధ్య రేసులో కాస్త వెనకబడ్డ హీరో నాగచైతన్య. అక్కినేని ఫ్యామిలీ నుంచి ఎంట్రీ ఇచ్చినా ఇప్పటికీ ఆస్థాయి స్టార్‌డమ్‌ని దక్కించుకోలేకపోతున్నాడు. తన టాలెంట్‌కు తగ్గ కథలు లభించకపోవడంతో నాగచైతన్యలో ఉన్న ఒరిజినల్ ప్రొటెన్షియాలిటీని ఇంత వరకు ఏ డైరెక్టర్ బయటికి తీసుకురాలేకపోతున్నాడు. దీంతో బాక్సాఫీస్ వద్ద తన సత్తాని అనుకున్న స్థాయిలో చూపించలేకపోతున్నాడు. గతంలో పోలిస్తే ఇప్పుడు మంచి జోష్ చూపిస్తున్న నాగచైతన్య వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో దూసుకుపోతున్నాడు.-తండేల్- మూవీతో సూపర్ హిట్‌ని తన ఖాతాలో వేసుకున్న నాగచైతన్య ఈ సినిమాతో రూ.100 కోట్ల క్లబ్‌లో చేరి అందిరి దృష్టిని ఆకర్షించాడు. ఇదే ఊపుతో ఇప్పుడు -విరూపాక్ష- ఫేమ్ కార్తీక్ దండు డైరెక్షన్‌లో రూపొందుతున్న మిస్టిక్ థ్రిల్లర్ అడ్వెంచరస్ యాక్షన్ డ్రామా -వృషకర్మ-లో నటిస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుక రానుంది.ఇదిలా ఉంటే చైతూ తన 25వ మూవీని వేసవిలో పట్టాలెక్కించబోతున్నాడు. దీన్ని ప్రతిష్టాత్మకంగా భావించి సరికొత్తగా తెరపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే దీనికి సంబంధించిన పక్కా ప్లాన్ అంతా రెడీ అయిపోయింది. ఈ మూవీకి -బెదురులంక- ఫేమ్ క్లాక్స్ దర్శకత్వం వహించనున్నాడు. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు మొదలయ్యాయి. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై అక్కినేని నాగార్జున నిర్మించబోతున్నారు. సహ నిర్మాతగా బన్నీ వాసు వ్యవహరిస్తుండగా జీ స్టూడియోస్ సమర్పిస్తోంది.మేజర్ ప్రొడ్యూసర్‌గా అన్నపూర్ణ స్టూడియోస్ వ్యవరిస్తుండగా నాన్ థియేట్రికల్ ఓటీటీ పార్ట్నర్‌గా జీ స్టూడియోస్ వ్యవహరిస్తోంది. నాగచైతన్య క్రేజ్‌ని పెంచి అతని మార్కెట్‌ని భారీ స్థాయికి చేర్చే మూవీగా దీన్ని భారీ స్థాయిలో తెరపైకి తీసుకొస్తున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. ఇందులో చైతూకు జోడీగా నటించే క్రేజీ హీరోయిన్ ఎవరు? .. కీలక పాత్రల్లో ఎవరెవరు నటిస్తార్నది త్వరలోనే తెలియనుంది.

# 17 ఏళ్ల నట ప్రయాణంలా నిర్మాతగానూ స్వేచ్ఛగా!



నిత్యామీనన్ నట ప్రస్తానం గురించి చెప్పాల్సిన పనిలేదు. బాల నటిగా వెండి తెరకు పరిచయమై హీరోయిన్ గా దక్షణాది చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసింది. మలయాళం, కన్నడం, తెలుగు, తమిళం ఏ భాషను నిత్యామీనన్ వదిలి పెట్టలేదు. అవకాశం వచ్చిన ప్రతీచోట సత్తా చాటే ప్రయత్నం చేసింది. అలాగని నటిగా ఏ నాడు హద్దులు మీరి నటించింది లేదు. పాత్రల విషయంలో ఎంతో సెలక్టివ్ గా ఉంటుంది. పారితోషికాన్ని పక్కనబెట్టి పాత్ర కోసం పని చేసే నటి. గ్లామర్ పాత్రల విషయంలో ఎంతో కేర్ ఫుల్ గా ఉంటుంది.అవసరమైతే? తప్ప ఆ రకమైన ఛాన్స్ తీసుకోదు. -ఘాటీ- లాంటి చిత్రంలో అత్యాచారానికి గురైన బాధితరాలి పాత్రలో నటించిందంటే? నిత్యామీనన్ పాత్రకు కనెక్ట్ అయితే ఎలా ఉంటుందని నిరూపించింది. అలాంటి పాత్ర పోషించాలంటే గట్స్ ఉండాలి. అవన్నీ తనలో నిండుగా ఉన్నాయని ప్రూవ్ చేసింది. -అలా మొదలైంది- నుంచి -భీమ్లా నాయక్- వరకూ నిత్యా మీనన్ ఎంతో సెలక్టివ్ గానే ప్రయాణాన్ని కొనసాగించింది. తెలుగు తెరపై 15 ఏళ్ల నట ప్రస్తానం ఆమెది. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎంతో స్వేచ్ఛగా పని చేసింది. ఏ నాడు పాత్రల పరంగా ఒత్తిడికి గురైంది లేదు.ఎంతో స్వేచ్ఛగా పాత్రల్ని ఎంపిక చేసుకుని ముందుకు సాగింది. ప్రస్తుతం తెలుగులో పెద్దగా అవకాశాలు రావడం లేదు. అలాగని ప్రేక్షకులకు దూరం కాలేదు. టీవీ షోలతో అభిమానులకు టచ్ లోనే ఉంది. మలయాళం, తమిళ సినిమాలతో మాత్రం బిజీగానే ఉంది. ఈ క్రమంలోనే అమ్మడు తాజాగా నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టింది.కేయూరి ప్రొడక్షన్స్ అనే బ్యానర్ ను స్థాపించింది. ఈ బ్యానర్ లో సినిమాలు కూడా అంతే స్వేచ్ఛగా నిర్మించా లనుకుంటోంది. నటిగా తన ప్రయాణం ఎలా సాగిందో? నిర్మాతగానూ అంతే సెలక్టివ్ గా ఉంటుందని సన్నిహితుల సమాచారం.ఈ బ్యానర్ కేవలం సినిమాలు తీయడానికే కాదు. బలమైన భావోద్వేగ మార్పును తీసుకురావడానికి స్థాపించబడింది. ఈ బ్యానర్‌లో వచ్చే సినిమాలు స్క్రిప్ట్‌కు , పాత్రల లోతుకు ప్రాధాన్యతనిస్తాయి. సినిమా అంటే కేవలం కేవలం కథ చెప్పడం మాత్రమే కాదు. మనుషుల అంతరాత్మను తాకే ఒక ప్రక్రియ. నట ప్రయాణమంతా సాఫీగా నిర్మాతగానూ కొనసాగాలి అన్నది నిత్యామీనన్ మాటల్ని బట్టి అర్థమవుతుంది. తన నిర్మాణ సంస్థ ద్వారా ప్రతిభావంతుల్ని కూడా వెలుగులోకి తీసుకురావాలని నిత్యామీనన్ భావిస్తోంది.ఈ ప్రయత్నం ఎంతో నిజాయితీగా ఉండాలంటోంది. అయితే తొలి చిత్రంగా ఎలాంటి సినిమా నిర్మిస్తుంది? అన్నది ఇంకా ప్రకటించలేదు. కేవలం బ్యానర్ మాత్రమే స్థాపించింది. ప్రస్తుతం నిత్యామీనన్ కమిట్ అయిన చిత్రాలన్నీ పూర్తయిన తర్వాత నిర్మాతగా ఎలాంటి సినిమా చేస్తుంది? అన్న దానిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇకపై నిత్యామీనన్ నటిగానే కాక..నిర్మాతగానూ రెండు పడవల ప్రయాణాన్ని ప్రేక్షకులు చూడబోతున్నారు.

# మీరా జాస్మిన్ టాలీవుడ్‌లో సెకెండ్ ఇన్నింగ్స్!



కేరళ కుట్టి మీరాజాస్మిన్ తెలుగు ప్రేక్షకులకు పరిచయం అసవరం లేని పేరు. తెలుగులో నటించింది కొన్ని సినిమాలే? వాటితోనే తనదైన ముద్ర వేసింది. అమ్మడు అందం, అభినయంతో ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. -అమ్మాయి బాగుంది- ,- గుడుంబా శంకర్-, - భద్ర-, - రారాజు-, -మహారధి-, -గోరింటాకు- లాంటి చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరించింది. తెలుగు సినిమాలతో పాటు పేర్లలల్ గా కన్నడ, తమిళ, మలయాళ భాషలో కూడా సినిమాలు చేసింది. అమ్మడు ఎక్కువగా మాతృ భాషకు ప్రాధన్యత ఇచ్చి పనిచేసింది. తెలుగులో చివరిగా స్వాగ్ అనే చిత్రంలో నటించింది.వాస్తవానికి 2013 తర్వాత కేవలం రెండు తెలుగు సినిమాల్లోనే నటించింది. అవి ఆశించిన ఫలితాలు సాధించలేదు. అటుపై 2014లో ధాంపత్య జీవితంలో కి అడుగు పెట్టింది. దీంతో తెలుగు సినిమాలకు పర్తిగా దూరమైంది. అప్పటి నుంచి ఇతర భాషల్లోనే బిజీగా కొనసాగింది. ప్రస్తుతం మాలీవుడ్, శాండిల్ వుడ్ లో ఎక్కువ సినిమాలు చేస్తోంది. అయితే తాజాగా మీరాజాస్మిన్ మళ్లీ టాలీవుడ్ లో కంబ్యాక్ అయ్యే ప్రయత్నాలు చేస్తోంది. వేర్వేరు భాషల్లో సెకెండ్ ఇన్నింగ్స్ కొనసాగిస్తోన్న నేపథ్యంలో తెలుగులో మళ్లీ ఎందుకు పని చేయకూడదు అన్న ఆలోచన నుంచి అమ్మడు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది.గతంలో ఉన్న పాత పరిచయాలతో టాలీవుడ్ మేనేజర్లకు టచ్ లో కి వెళ్తోందని తెలిసింది. మీరాజాస్మిన్ వయసు 44 ఏళ్లు. కీలక పాత్రలటకు..క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మంచి అవకాశాలు వస్తాయి. అంతకంటే ముందే సీనియర్ హీరోలకు పర్ఫెక్ట్ ఛాయిస్ గానూ చెప్పొచ్చు. చిరంజీవి, బాలయ్య, వెంకటేష్, నాగార్జున లాంటి స్టార్లకు మ్యాచ్ అవుతుంది. ఆ నలుగురు హీరోలకు హీరోయిన్ల సమస్య ఎప్పుడూ ఉంటుంది. కాబట్టి మేకర్స్ సీనియర్లకు జోడీగా ఎంపిక చేయొచ్చు. వీరితో మీరాజాస్మిన్ నటించింది లేదు. తర్వాత తరం స్టార్లతోనే సినిమాలు చేసింది. ఈనేపథ్యంలో సీనియర్ల సరసన ఫ్రెష్ అప్పిరియన్స్ ఇస్తోంది.ప్రస్తుతం మాలీవుడ్, కన్నడలో కూడా సీనియర్ హీరోల చిత్రాల్లోనే నటిస్తోంది. మోహన్ లాల్ హీరోగా నటిస్తోన్న 366 చిత్రంలో ఈ భామే హీరోయిన్ గా నటిస్తోంది. ఇందులో ఆమె నైసీ అనే పాత్రలో మోహన్ లాల్ కు భార్య గా నటిస్తోంది. దాదాపు 13 ఏళ్ల తర్వాత వీరిద్దరూ కలిసి నటించడం మరో ఇంట్రెస్టింగ్ విషయం. లాల్ నటించిన గత సినిమాల్లోనూ మీరాజాస్మిన్ నటించింది. అయితే అవి పూర్తి స్థాయి పాత్రలు కాదు. మీరాజాస్మిన్ నటిగా ఎదిగే క్రమంలో వచ్చిన అవకాశాలు అవన్నీ. తాజా అవకాశం పట్ల అమ్మడు ఎంతో సంతోషంగా ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM